శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★




సిపిఐ మాజీ ఉపప్రధాన కార్యదర్శి నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి నేడు


3

సంపుటి 09, సంచిక: 174 | ఆదివారం | 24-05-2026 | ఖమ్మం    Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar    పేజీలు: 12+8 | వెల రూ. 5.00


జూన్ 1న

## రెండో విడతలో నియోజకవర్గానికి

# రెండువేల ఇళ్లు

## ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత పంపిణీ ప్రారంభం

- నియోజకవర్గంలో 1500 మంది స్థలాలున్న వారికి రూ.5 లక్షలు మంజూరు
- 14,800 పూరి గుడిసె వాసులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు
- క్యూర్ పరిధిలో ఏడు లక్షల మంది దరఖాస్తు
- స్థలాలున్న 18,500 మందికి ఈనెలాఖరు వరకు ప్రొసీడింగ్స్
- గోదావరి పుష్కర పనులకు రూ.వెయ్యి కోట్లు కేటాయింపు
- తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరు
- జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్నభోజన పథకం అమలు
- కరీంనగర్ జిల్లాలో అసోం రైఫిల్స్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్ గ్రూప్ సెంటర్ల ఏర్పాటుకు 14 ఎకరాల కేటాయింపు
- కేసముద్రం ఫైర్ స్టేషన్‌కు 14 పోస్టులు
- 2026–30 లైఫ్ సైన్సెస్ పాలసీకి కేబినేట్ ఆమోదం
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/ హైదరాబాద్



రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఆమోదించింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌డిఎస్ ఎస్ లో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులను విడుదల చేసేందుకు కేబినెట్ అనుమతించింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని డిసిఎంఎస్‌లను మార్క్ ఫెడ్‌లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిజిఆర్‌ఐసి) ను హాకాలో విలినం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశంలో

తరువాయి 8లో



# హీట్ వేవ్ హై అలర్ట్

- రాష్ట్రంలో వడదెబ్బకు ఏడు జిల్లాల్లో 16 మంది మృతి
- మృతులకు రూ.4 లక్షల నష్టపరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- ఉష్ణోగ్రత పరిస్థితులపై మంత్రి పొంగులేటి అత్యవసర సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. తీవ్ర వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతల పరిస్థితులపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సచివాలయంలో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా 7 జిల్లాల్లో మొత్తం 16 మంది మృతి చెందినట్లు జిల్లా కలెక్టర్ల నివేదికల్లో వెల్లడైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు, వరంగల్ అర్బన్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున, జోగులాంబ గద్వాల్, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున నష్టపరిహారం

తరువాయి 8లో

# పెట్రోల్‌పై 87, డీజిల్‌పై 91 పైసలు



## మళ్లీ ఇంధన ధరల పెంపు

- పది రోజుల్లోనే మూడుసార్లు వడ్డన మొత్తంగా రూ. 5 భారం
- హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 112.84కు చేరిక
- మరోవైపు సిఎన్‌జి ధరలు కూడా కిలోకి రూ. 1 పెంచిన సర్కార్

**న్యూఢిల్లీ :** పెట్రో ధరలకు రెక్కలొచ్చాయి. 'గోరుచుట్టు మీద రోకటి పోటు' అన్నచందంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ సామాన్యుడిపై ధరల భారం మోపుతుంది. ఇప్పటికే రెండుమార్లు పెట్రో ధరలను పెంచిన కేంద్రం తాజాగా మరోసారి పెంచింది. దీంతో నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటుతుండడంతో సామాన్యుడి బతుకుబండి లాగడం గగనంగా మారింది. ధరలపై పెంపుపై ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నా మోదీకి ప్రభుత్వానికి చలనం లేకుండా పోయింది. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు వడ్డించింది. పది రోజుల్లో ధరలు పెంచడం ఇది మూడవసారి. మొత్తంగా రూ. 5 పెరిగింది. అంతర్జాతీయ చమురు ధరల పెరుగుతున్నాయంటూ ఆ భారాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు వినియోగదారులపైకి నెట్టాయి. దీంతో పాటు, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) ధరలు కిలోకు రూ. 1 మేర పెరిగాయి. ఇటీవలి రోజుల్లో ఇది

తరువాయి 8లో

# పాలిసెట్‌లోనూ బాలికలదే హవా

- 82.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- బాలురు 79.92, బాలికలు 86.38 శాతం పాస్
- ఫలితాలను విడుదల చేసిన పాలిసెట్ కన్వీనర్ శ్రీదేవసేన



ప్రజాపక్షం/హైదరాబాద్

'తెలంగాణ పాలిసెట్ 2026' పరీక్షలో 82.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.ఇందులో బాలురు 79.92 శాతం, బాలికలు 86.38 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్‌లో పాలిసెట్ కన్వీనర్ శ్రీదేవసేన శనివారం ఫలితాలను విడుదల చేశారు. 2026–27విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లకు ఈ నెల 27వ తేదీన కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. మొదటి దశ కౌన్సెలింగ్ సీట్లను జూన్ 6వ తేదీన కేటాయిస్తారు. అదే నెల 9వ తేదీన పాలిటెక్నిక్ విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది. చివరి విడత కౌన్సెలింగ్ జూన్ 6వ తేదీన కేటాయిస్తారు. కాగా చివరి విడత కౌన్సెలింగ్ జూన్ 15వ తేదీన ప్రారంభమై 22వ తేదీతో ముగుస్తుంది. జూన్ 27వ తేదీ నుంచి 30 వరకు ఇంటర్నల్ స్లైడింగ్ నిర్వహిస్తారు. జులై 1 నుంచి 8వ తేదీ మధ్య పూర్తి స్పాట్ అడ్మీషన్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. పాలిసెట్ 2026' పరీక్షలో ఎంపిపి స్ట్రీమ్ లో మొత్తం 98,029 మంది పరీక్ష రాయగా 81,307 మంది, ఎంబైపిసి స్ట్రీమ్ లో 79,652 మందికిగాను 81.25 శాతం అర్హత సాధించారు. ఎంపిసి స్ట్రీమ్‌లో 52,201 మందిలో

తరువాయి 12లో




# యాదగిరిగుట్టకు సరికొత్త శోభ

- భక్తుల సౌకర్యార్థం, ఆధ్యాత్మిక కార్యక్రమాల విస్తరణకు రూ.99.55 కోట్ల అభివృద్ధి పనులు
- కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి వేద పాఠశాలకు శంకుస్థాపన
- తిరుమల తరహాలో భక్తులకు అత్యుత్తమ వసతులు : కొండపై రూ.43.12 కోట్లతో డార్మిటరీలు

ప్రజాపక్షం/యాదాద్రి

తెలంగాణ ప్రజల ఆరాధ్యదైవం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ పరిసరాలు సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి. క్షేత్ర పరిధిలో భక్తుల సౌకర్యార్థం, ఆధ్యాత్మిక కార్యక్రమాల విస్తరణ కోసం ప్రభుత్వం సంకల్పించిన రూ. 99.55 కోట్ల ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ చరిత్రాత్మక పర్యటనలో భాగంగా కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేద పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భారతీయ సనాతన ధర్మ ప్రచారానికి, వేద విద్యను భావితరాలకు అందించేందుకు గాను యాదగిరిగుట్టలో రూ. 43.80 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వేద పాఠశాలను నిర్మించనున్నారు. స్వామివారిని దర్శించుకునే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ.99.55 కోట్లతో ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. రూ.43.80 కోట్లతో వేద పాఠశాల, రూ.9.87 కోట్లతో

తరువాయి 8లో



# న్యాయవాది హత్య!

- హైదరాబాద్ -మాసాబ్ ట్యాంక్ సమీపంలో ఖాజా మొయినుద్దీన్‌ను ఢీకొట్టిన కారు
- తొలుత హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేసిన పోలీసులు
- వక్ఫ్ బోర్డు భూముల వివాదం నేపథ్యంలో హత్య జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించిన పోలీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ సమీపంలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఒక కారు ఢీకొట్టింది. ఆయన కారు ఎక్కుతున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఆ తర్వాత ఢీకొట్టిన కారు అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఖాజా మొయినుద్దీన్‌ను ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్ది గంటలకే మృతి చెందారు. మొదట ఈ ఘటనను పోలీసులు హిట్ అ్ండ రన్ కేసుగా నమోదు చేశారు. ఆ తర్వాత

తరువాయి 8లో

# భగ్గుమన్న పాతకక్షలు!

## బిఆర్ఎస్ నేత దారుణ హత్య



- మృతదేహాన్ని మూడు భాగాలుగా విడగొట్టి గోనె బస్తాలో కుక్కిన వైనం
- సూర్యాపేట మండలం యల్కారం గ్రామంలో దారుణ ఘటన

ప్రజాపక్షం/సూర్యాపేట

సూర్యాపేట మండలంలోని యల్కారం గ్రామంలో పాతకక్షలు భగ్గుమన్నాయి. మందు పార్టీకి పిలిచి ప్రత్యర్థులు బిఆర్ఎస్ నేత చింతలపాటి మధును దారుణంగా నరికి హత్యచేశారు. మృతదేహాన్ని మూడు భాగాలుగా విడగొట్టి గోనె బస్తాలో కుక్కి గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో ఉన్న కల్వర్టు కింద (ఎస్ఆర్ఎస్‌పి కాల్వలో) పడవేసిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి

తరువాయి 8లో

# కాక్రోచ్ జనతా పార్టీకి షాక్!

## అభిజీత్ దీప్కే అకౌంట్లు హ్యాక్, వెబ్‌సైట్ డౌన్

**న్యూఢిల్లీ :** సామాజిక మాధ్యమాల్లో వ్యంగ్యంగా రాజకీయ విమర్శలు చేస్తూ, యువతలో మంచి క్రేజ్ సంపాదించుకున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే శనివారం సంచలన ఆరోపణలు చేశారు. తన సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్ అయ్యాయని, తన వెబ్‌సైట్ డౌన్ అయ్యిందని అన్నారు. అందువల్ల ప్రస్తుతం తనకు

తరువాయి 12లో

## అభిజీత్‌ను బెదిరించడం దుర్మార్గం : కె.రామకృష్ణ

12



సమ్మెచేసే హక్కుపై.. అంతర్జాతీయ న్యాయస్థానం


# 'చరిత్రాత్మక తీర్పు'ను స్వాగతిస్తున్నాం

## 'భారత కార్మికవర్గానికి ఇది ఒక గొప్ప ఊరట' : ఎఐటియుసి ప్రధానకార్యదర్శి అమర్‌జీత్‌కౌర్

## సంఘ స్వేచ్ఛపై 'ఐఎల్ఓ కన్వెన్షన్ 87'లో స్పష్టత లేదన్న యజమానుల వాదనకు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ :** సమ్మె చేసే హక్కు అనేది సంఘ స్వేచ్ఛపై ఐఎల్ఓ కన్వెన్షన్ 87లో ఒక ఆవశ్యకమైన, రక్షితమైన అంశం అని కార్మికవర్గం ఎప్పటినుంచో తెలుసుకుని విశ్వసిస్తున్న విషయాన్ని నిశ్చయంగా ధృవీకరిస్తూ 14మంది న్యాయమూర్తులతో కూడిన అంతర్జాతీయ న్యాయస్థానం ధన్మాసనం వెలువరించిన చరిత్రాత్మక అడ్వైజరీ అభిప్రాయాన్ని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) గొప్ప ఆశావాదంతో స్వాగతించింది. ఈ మేరకు శనివారం ఎఐటియుసి ప్రధానకార్యదర్శి అమర్‌జీత్ కౌర్ ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ తీర్పు కార్మిక వర్గాన్ని యాంత్రీకరించడానికి, వారి సామూహిక చర్యలను నేరంగా పరిగణించడానికి తమ సమయాన్ని వృథా చేసిన ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికి, నయా ఉదారవాద రూపకర్తలకు ఒక తీవ్రమైన ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. ఒకవైపు కార్మికుల పేదరికాన్ని ఆసరాగా చేసుకుని వారిని అభద్రత అనే అగాధంలోకి నెడుతూ మరోవైపు సమ్మెలను నేరంగా పరిగణిసూ ప్రజాస్వామ్య హక్కులను అణిచివేస్తున్న కీలక తరుణంలో ఈ తీర్పు చట్టపరమైన స్థిరత్వాన్ని పునరుద్ధరించిందన్నారు. కన్వెన్షన్ 87లో సమ్మె చేసే హక్కు స్పష్టంగా లిఖించబడలేదని, దశాబ్దానికి పైగా తమ శాయశక్తులా

తరువాయి 12లో




# ఇరాన్ గగనతలం మూసివేత

## మళ్లీ దాడులకు అమెరికా సన్నాహాలు

**టెహ్రాన్:** పశ్చిమాసియాను మరోసారి యుద్ధ మేఘాలు కమ్మేస్తున్నాయి. ఓ వైపు శాంతి చర్చల్లో స్వల్ప పురోగతి కనిపించి... త్వరలోనే ఒప్పందం జరిగేందుకు అవకాశాలు ఉన్నట్లు సౌదీ అరేబియా వెల్లడించిన నేపథ్యంలో తాజా పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇరాన్‌పై మరోమారు భీకర దాడులకు అమెరికా వ్యూహాలు సిద్ధం చేసుకున్నది. ఏ క్షణంలోనైనా దాడి జరగవచ్చున్న సంకేతాలు వెలువరించింది. దీంతో

తరువాయి 12లో




## భూమిని మించిన గురుత్వాకర్షణ



చైనా అభివృద్ధి చేసిన హైపర్‌గ్రావిటీ సెంట్రిఫ్యూజ్ విప్లవం ఆధునిక శాస్త్ర సాంకేతికరంగంలో ఒక కీలక మలుపుగా పేర్కొంటున్నారు. 2025 చివరి, 2026 ప్రారంభంలో హంగ్జౌ నగరంలో ఏర్పాటు చేసిన సెంట్రిఫ్యూగల్ హైపర్‌గ్రావిటీ అండ్ ఇంటర్ డిసిప్లినరీ ఎక్స్‌పెరిమెంట్ ఫెసిలిటీ (సిహెచ్ఐఇఎఫ్–ఛీఫ్) కేంద్రం, భూమి గురుత్వాకర్షణను ప్రయోగశాలలోనే వేల రెట్లు పెంచి అధ్యయనం చేయగలిగిన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడాలేని స్థాయిలో శక్తివంతమైన సదుపాయం. సాధారణంగా భూమిపై మనం అనుభవించే గురుత్వాకర్షణను 1జి అని పిలుస్తారు. కానీ ఛీఫ్‌లో ఉన్న భారీ సెంట్రిఫ్యూజ్ యంత్రం దాదాపు 2,000రెట్లు ఎక్కువ గురుత్వ శక్తిని (2000జి) సృష్టించగలదు. అంటే, జూపిటర్ వంటి భారీ గ్రహాల లోతైన అంతర్గత భాగాల్లో లేదా భూమి అంతర్భాగంలో ఉండే తీవ్ర ఒత్తిడి, బరువు పరిస్థితులను చిన్న ప్రయోగశాలలోనే అనుకరించడం సాధ్యమవుతుంది. ఇది సమయం, స్థలాన్ని సంకోచించడం లాంటి శాస్త్రీయ అవకాశం కల్పిస్తుంది. సాధారణంగా దశాబ్దాలు పట్టే ప్రక్రియలను కొన్ని నిమిషాల్లో లేదా గంటల్లో పరిశీలించవచ్చు. ఈ కేంద్రంలో రెండు ముఖ్య దశలు ఉన్నాయి. మొదటి దశ ఛీఫ్ 1300, ఇది సుమారు 300 గ్రావిటీల శక్తితో 20 టన్నుల లోడ్‌ను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంది. ఇది ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద హైపర్‌గ్రావిటీ సెంట్రిఫ్యూజ్‌గా గుర్తింపు పొందింది. తదుపరి దశగా అభివృద్ధి చేస్తున్న ఛీఫ్1900, దాదాపు 1,900జి టన్నుల స్థాయికి చేరుకోనుంది. ఇది ఇప్పటివరకు అమెరికాలో ఉన్న 1,200జి టన్నుల సామర్థ్యాన్ని కూడా మించి పోతుంది. ఈ సాంకేతికత వల్ల ప్రధానంగా లాభపడే రంగాలు విస్తృతంగా ఉన్నాయి. ముఖ్యంగా భూకంపాల పరిశోధన, డ్యామ్‌లు, భారీ కట్టడాల భద్రత, లోతైన సముద్ర ఒత్తిడులు, భూభౌతిక మార్పులు వంటి అంశాలను వాస్తవానికి దగ్గరగా ప్రయోగాల్లో పరీక్షించవచ్చు. ఇప్పటివరకు కంప్యూటర్ మోడళ్లపై ఆధారపడిన అంచనాల స్థానంలో, ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా డ్యామ్ విఫలాలు ఎలా జరుగుతాయో, భారీ భూకంపాలు భూమి నిర్మాణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకునే అవకాశం లభిస్తుంది.

## నన్ను అద్దెకు తీసుకోండి!



జపాన్‌లో ఒక వ్యక్తి చేస్తున్న పని మొదట వినగానే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. అతను సంవత్సరానికి దాదాపు 80,000 డాలర్లు సంపాదిస్తున్నాడు, కానీ అది ఏ వ్యాపారం, ఉద్యోగం లేదా నైపుణ్యంతో కూడిన సేవ కాదు. అతను తనను తాను అద్దెకు ఇచ్చుకుంటాడు. అయితే ఆ అద్దె అంటే స్నేహం ఇవ్వడం కాదు, సలహాలు చెప్పడం కాదు, థెరపీ చేయడం అయితే అసలు కాదు. అతను అందించే సేవ చాలా పరిమితమైనది, స్పష్టమైన నియమాలతో కూడినది. ఒంటరితనంతో బాధపడుతున్న వారు అతన్ని సంప్రదిస్తారు. అతను వారి పక్కన కూర్చుంటాడు. కలిసి భోజనం చేస్తాడు. అవసరమైతే ఏదైనా కార్యక్రమానికి తోడు వెళ్తాడు. కొన్నిసార్లు జనాల్లో వారి పక్కన నిశ్శబ్దంగా నిలబడి ఉంటాడు. 'సలహాలు ఇవ్వను.. భావోద్వేగ కౌన్సెలింగ్ చేయను.. అడిగితే తప్ప మాట్లాడను. ఎదుటి వ్యక్తి జీవితం గురించి తీర్పులు ఇవ్వడం, విశ్లేషించడం, పరిష్కారాలు సూచించడం నా పనిలో భాగం కాదు' అని ముందుగానే స్పష్టం చేస్తాడు. ఇది చాలా చిన్నదిగానూ, కొంత విచిత్రమైనదిగానూ కనిపించినప్పటికీ, ఈ సేవకు మంచి స్పందన రావడానికి గల కారణం మాత్రం చాలా లోతైనది. చాలా సందర్భాల్లో మనుషులకు మాటలు అవసరం ఉండదు. సమస్యలకు వెంటనే పరిష్కారాలు కావాలనే ఆశ కూడా ఉండదు. కేవలం ఎవరో ఒకరు తమ పక్కన ఉండటం చాలు. మాట్లాడకుండా, ఒత్తిడి లేకుండా, అంచనాలు పెట్టకుండా ఒక మానవ ఉనికి అనుభవించాలన్న కోరికే ఇక్కడ ప్రధానంగా కనిపిస్తుంది. ఇది ఆధునిక ఒంటరితనానికి ఒక స్పష్టమైన అద్దం. మనం ఎప్పుడూ కనెక్ట్ అయి ఉన్నామనే భావనతో జీవిస్తున్నాం. మెసేజ్‌లు, నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా ద్వారా రోజంతా మాట్లాడుతున్నాం. అయినా నిజమైన మానవ సమీపం మాత్రం అరుదైపోయింది. ప్రతి సంబంధం ఏదో ఒక పాత్ర, బాధ్యత, అంచనాతో ముడిపడి ఉంటుంది. మాట్లాడితే స్పందించాలి, స్పందిస్తే అర్థం చేసుకోవాలి, అర్థం చేసుకుంటే పరిష్కారం చూపించాలి అన్న ఒత్తిడి చాలా మందిని అలసటకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో తీర్పులేని, డిమాండ్‌లు లేని, బాధ్యతలేని మానవ సంబంధం ఒక విలువైన వనరుగా మారింది. మనుషులు ఇప్పటికీ ఒకరినొకరు కోరుకుంటున్నారు. కానీ నాటకం లేకుండా, అంచనాలు లేకుండా, ఒత్తిడి లేకుండా. ఇది ఒంటరితనానికి పరిష్కారం కాదు. కానీ అది మన జీవితాల్లో ఎంత లోతుగా పాతుకుపోయిందో చెప్పే నిశ్శబ్ద సంకేతం.

## 'జీరో క్యాలరీ' వట్టిమాట



జీరో క్యాలరీ ఆహారం అనే భావన ప్రజల్లో విస్తృతంగా వినిపించినా, శాస్త్రీయంగా అది పూర్తిగా సరైనది కాదు. ఏ ఆహారమైనా కొంతమేర శక్తి (క్యాలరీ)ని కలిగి ఉంటుంది. ఉదాహరణకు, సెలరీ లేదా వాటర్‌క్రెస్ వంటి తక్కువ క్యాలరీల ఆహారాలు కూడా పూర్తిగా శూన్య శక్తిని కలిగి ఉండవు. ఇవి తక్కువ శక్తి కలిగిన ఆహారాలు మాత్రమే. మన శరీరం ఆహారాన్ని జీర్ణించడానికి, శోషించడానికి, మెటబలైజ్ చేయడానికి కొంత శక్తిని వినియోగిస్తుంది. ఈ ప్రక్రియను 'థెర్మిక్ ఎఫెక్ట్ ఆఫ్ ఫుడ్' అంటారు. కొంత మంది వాదన ప్రకారం, సెలరీ వంటి ఆహారాలను జీర్ణించడానికి ఖర్చయ్యే శక్తి, వాటి ద్వారా లభించే శక్తికంటే ఎక్కువగా ఉంటుందని చెబుతారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వాస్తవానికి, ఇలాంటి తక్కువ క్యాలరీల ఆహారాలు శరీరానికి చాలా తక్కువ శక్తినే ఇస్తాయి, కానీ జీర్ణ ప్రక్రియలో అంతకంటే ఎక్కువ శక్తి ఖర్చవుతుందని చెప్పడం అతిశయోక్తి. అయినప్పటికీ, ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి, ఎందుకంటే ఇవి తక్కువ క్యాలరీలతో పాటు ఎక్కువ ఫైబర్, నీటిని కలిగి ఉంటాయి. కాబట్టి, జీరో క్యాలరీ ఆహారం అనే పదం ఒక అపోహ మాత్రమే. సరైన అర్థం ఏమిటంటే, కొన్ని ఆహారాలు తక్కువ శక్తిని ఇస్తాయి, కానీ పూర్తిగా శూన్య క్యాలరీలు కలిగిన ఆహారం లేదు.

## మనిషిలోని రసాయనాల విలువెంత?




మనిషి శరీరంలోనూ కొన్ని రసాయనాలు ఉంటాయి. వాటి విలువ లక్షలు కోట్ల రూపాయల్లో ఉంటుందని కొంతమంది వాదన. అంటే మన శరీరంలోని ఆక్సిజన్, కార్బన్, హైడ్రోజన్, నైట్రోజన్ వంటి మూలకాలను పరిశోధన శాలల్లో వాడేందుకు కొనుగోలు చేస్తే ఎంత ఖరీదు అవుతుందనే ఒక ఊహాజనితమైన లెక్కలు ఇవి. నిజానికి ఇలాంటి లెక్కలు శాస్త్రీయ ప్రయోగశాలల్లో ఉపయోగించే అత్యంత శుద్ధి చేసిన రసాయనాల ధరలపై ఆధారపడి ఉంటాయి. వాటితో పోలిస్తే శరీరంలోని ఎలిమెంట్స్ విలువ ఎక్కువగా కనిపిస్తుంది. కానీ ఇక్కడ గమనించాల్సిన ప్రధాన అంశం ఏమిటంటే, శరీరంలోని మూలకాలను ల్యాబొరేటరీలకు కొనుగోలు చేసే రూపంలోనే ఖరీదు చేయాలి. ఇతరత్రా మార్గాల్లో అంటే, ఇలాంటి మూలకాలు ప్రకృతిలో చాలా చౌకగా లభిస్తాయి. ఉదాహరణకు, నీరు, గాలి, సాధారణ ఆహారం వంటివి తక్కువ ధరకే దొరుకుతాయి. కాబట్టి మనిషిలోని రసాయనాలకు లక్షల రూపాయల విలువ ఉంటుందనేది కేవలం వాదనకు మాత్రమే పనికి వస్తుంది.

– బిఎస్ఎస్ మైత్రేయి

# ఆర్థిక సంక్షోభ భారం

కేంద్ర ప్రభుత్వం శనివారంనాడు – 8 రోజుల్లో మూడవసారి పెట్రోలు, డీజిల్ రిటైల్ రేట్లు పెంచింది. మూడు దశల్లో లీటరుకు సగటు హెచ్చింపు రూ.4.90పైసలకు పైగా ఉంది. దీనితో ఆయిలు మార్కెటింగ్ కంపెనీల రోజువారీ నష్టం రూ.1000కోట్లనుంచి రూ.750కి తగ్గిందని, మొత్తం నష్టం పూడ్చుకోవాలంటే లీటరుకు రూ.25 నుంచి 30వరకు పెంచాలనే ప్రచారం కూడా మొదలైంది. అంచెలంచెలుగా పెంచుతున్న ధరలపట్ల ప్రజలు అసమ్మతిని, ఆగ్రహాన్ని తటస్థీకరించేందుకు ఈ ప్రచారం ఉద్దేశించబడింది. ఆయిలు రిటైల్ రేటు ప్లస్ కేంద్ర పన్నులతో కూడిన ఈ రేటుపై రాష్ట్రాల వ్యాట్ అదనం. ఒకవైపు వాణిజ్యగ్యాస్, సిఎన్‌జి రేట్ల పెంపుదలతో తినుబండారాలు, ఆటోరవాణా చార్జీలు పెరిగాయి. వంటగ్యాస్ ఎల్‌పిజి రేటు పెంపుదల వంటింటి భారం పెంచింది. దప్పిక అయినప్పుడు బావి తవ్వుకునే చందంగా ఎల్‌పిజి నుంచి ఎల్ఎన్‌జికి మారాలని హడావుడి చేస్తున్నారు. పెట్రోలు, డీజిల్ రేట్ల పెంపుదలతో ప్రయాణ, సరుకు రవాణా ఛార్జీలు పెరిగి అన్ని నిత్యజీవితావసర సరుకుల రిటైల్ ధరలు పెరుగుతున్నాయి. అంటే ఈ ఆర్థిక సంక్షోభం భారాన్ని సామాన్య ప్రజలు ఎక్కువగా మోస్తున్నారు. ఇదేమన్నా కొత్తనా, ఎప్పుడైనా ఇంతేకదా అని సమాధానం చెప్పుకోవటం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయస్థితి ప్రజలను ఆవహించింది. దీనికంతటికీ పశ్చిమాసియా యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా నమ్మమంటోంది ప్రభుత్వం. మన పెట్రో రేట్ల పెంపుదల బహుతక్కువ, చుట్టుపక్కల దేశాల్లో చాలా ఎక్కువ అని మోదీ ప్రభుత్వం ప్రజలకు జోల పాడుతున్నది. ఈ ఇబ్బందులు ఆకస్మికంగా తలెత్తినట్లు చెబుతోంది. హోర్ముజ్ మూసివేతకు ముందు స్వేచ్ఛగా చమురు ఓడల ప్రయాణాలు సాగుతున్న కాలంలో – క్రూడ్ అంతర్జాతీయ మార్కెట్ రేటు తక్కువగా ఉన్న కాలంలో మోదీ ప్రభుత్వం ఏమన్నా పెట్రోలు, డీజిలు పంపు రేట్లు తగ్గించిందా? నాలుగేళ్ల నుంచి రేటు తగ్గింపులను నిలుపు చేసి ప్రజల జేబులు కత్తిరిస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు ఎంతో చాకచక్యంగా, కష్టకాలంలో, ప్రజలను ఆదుకుంటున్నట్లుగా, నాలుగేళ్లలో పెట్రో రిటైల్ రేట్లు పెంచటం ఇదే మొదటిసారి అంటోంది. ఇది మాత్రం నిజం. కాని ఇది నాలుగేళ్లకుపైగా ప్రజలకివ్వాల్సిన రేటు రాయితీని వారికివ్వకుండా ప్రభుత్వ బొక్కసం నింపుకున్న వాస్తవాన్నిది మరుగుపరచదు.

ఈ ఆర్థిక సంక్షోభం మాత్రం మోదీ ప్రభుత్వం నమ్మింపజూస్తున్నట్లు ఆకస్మికంగా ఉత్పన్నమైంది కాదు. గత దశాబ్దంలో ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక, వ్యూహాత్మక విధానాల పర్యవసానం. మన ఆర్థిక వ్యవస్థను దిగుమతులపై ఆధారపడేటట్లు చేయటం, కార్పొరేట్ల అనుకూల అభివృద్ధి విధానాలు అమలు చేయటం, వ్యూహాత్మక నిల్వల్లో బలహీనంగా ఉండటం – అసలు సంక్షోభం ఈ ఆర్థిక వ్యవస్థ నమూనాలో ఉంది.

మన దేశం తన ఆయిలు అవసరాల్లో 88–90 శాతం దిగుమతి చేసుకుంటోంది. 2014లో అది 77శాతం. 'ఆత్మనిర్భర్ భారత్' నినాదాలివ్వటం తప్ప స్వయం సమృద్ధి సాధనకు ఆయిలు రంగాల్లో నిర్దిష్టంగా చేసిందేమీ లేదు. 40 దేశాల నుంచి ఆయిలు దిగుమతి చేసుకుంటున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. అయినా పశ్చిమాసియా, అమెరికా బలపరిచే దేశాలమీదే ఎక్కువ ఆధారపడుతోంది. 2012 తర్వాత, అమెరికా ఆంక్షల తదుపరి భారత్–ఇరాన్ 'రూపాయి – రియల్ చెల్లింపు' మెకానిజం ఏర్పాటు చేసుకున్నాయి. అయితే మోదీ ప్రభుత్వ అమెరికా అనుకూల విధానంతో ఇరాన్ నుంచి ఆయిలు కొనుగోలు దాదాపు నిలిచిపోయింది. అంతేకాదు, రష్యా–ఉక్రేన్ యుద్ధం తర్వాత రష్యాపై అమెరికా ఆంక్షలు విధించిన కారణంగా రష్యా తన ఆయిలును చాలా తక్కువ ధరకు విక్రయించింది. అయితే మోదీ ప్రభుత్వం ఈ లబ్ధిని ప్రజలకు చేకూర్చకుండా ప్రైవేటు ఆయిలు కంపెనీలకు ఇచ్చింది. మరో విధాన వైఫల్యం – ఆయిలు వ్యూహాత్మక నిల్వలను పెంచుకోకపోవటం.

ఆయిలు రంగమే కాదు, ఆర్థిక రంగంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. డాలర్‌తో రూపాయి మారక విలువ 2014లో రూ.60ఉండగా, ఇప్పుడది రూ.96దాటింది. దీంతో దిగుమతులు భారమైనాయి, ద్రవ్యోల్బణం పెరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ వినిమయం తగ్గింది. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గుదల కొనసాగుతూ ఉందని దీని అర్థం. డాలర్‌తో రూపాయి విలువ రూ.100దాటినా ఆర్‌బిఐ జోక్యం చేసుకోవలసిన పనిలేదని 16 వ ఆర్థికసంఘం చైర్మన్ అరవింద్ పనగారియా సూచించారు. అయితే ఆ లక్ష్మణరేఖ దాటి రూపాయి బలహీనపడితే ప్రపంచంలో భారత్ ప్రతిష్ట, జిడిపి ర్యాంకింగ్ దిగజారుతుందని ఆర్ఎస్ఎస్ ఆర్థిక విభాగం స్వదేశీ జాగరణ్ మంచ్ కో–కన్వీనర్ అశ్వనీ మహాజన్, పన్‌గారియా 'ఎక్స్' పోస్టుకు సమాధానం ఇచ్చారు. జిడిపి ర్యాంకింగ్‌లో త్వరలో మూడవ స్థానానికి చేరుకుంటామని మోదీ ప్రభుత్వం గావించిన గంభీర ప్రచారం ఇప్పటికే మొద్దుబారి నాలుగునుండి ఐదవ స్థానానికి దిగజారాం. మన పరిశ్రమను ఇతర మార్గాల ద్వారా కాపాడుకోవాలని మహాజన్ అన్నారు. మరోవైపున, విదేశీయులు పోర్టుఫోలియో పెట్టుబడులు వెనక్కి తీసుకుపోవటం భారీగా కొనసాగుతూనే ఉంది. కాబట్టి సంక్షోభాలను తట్టుకోవాలంటే మన ఆర్థిక విధానం 'అంబానీ–అదానీ' మోడల్ నుంచి (కొద్ది కంపెనీలు ఇంధనం, రేవులు, విమానాశ్రయాలు, మౌలిక వసతులపై పట్టు కలిగి ఉండటం) ఇంధన భద్రత, వ్యూహాత్మక స్టోరేజి, దేశీయ ఉత్పత్తి, సాంకేతికాభివృద్ధి, ఉపాధి కల్పన దిశగా మారాలి. అది మితవాద విధానాల మోదీ పాలనలో సాధ్యమా?

# మానవ వనరుల అభివృద్ధికి పోషకాహార భద్రత అత్యవసరం



కమల హాసన్ తుమ్మ
9505618252

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో పాఠశాల విద్యలో AI వినియోగం పై కమిటీ వెయ్యాలి అని నిర్ణయించే సమయంలో మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ రఘు రామ్ రాజన్ ను సలహాలు అడిగినప్పుడు వారు ప్రధానంగా సూచించిన అంశం. మానవ వనరుల అభివృద్ధి కోసం పోషకాహార లోపం తగ్గించుకోవాల్సిన అవ సరం ఉందని సూచించారు. ఈ సూచన మన రాష్ట్రంలో ఉన్న పోషకాహార సమస్యను స్పష్టంగా తెలియజేస్తుంది. మానవ వనరుల అభివృద్ధి ఏ దేశానికైనా అత్యంత కీలకమైన అంశం. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురో గతి, సామాజిక సమతుల్యత, ఇవన్నీ మానవ వనరుల నాణ్యతపై ఆధారపడి ఉంటాయి. అయితే, నాణ్యమైన మానవ వనరులు రూపుదిద్దుకోవాలంటే, విద్యతో పాటు ఆరోగ్యకరమైన శారీరక, మానసిక స్థితి కూడా సమా నంగా అవసరం. ఈ సందర్భంలో+ పోషకాహార లోపం అనే సమస్యను నిర్లక్ష్యం చేయడం దేశ భవిష్యత్తును సవాలు చేసే అంశంగా మారింది. ఈనాటి పరిస్థితుల్లో పేద, దిగువ మధ్యతరగతి మరియు మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించా లని ఆశిస్తూ ప్రభుత్వ లేదా ప్రైవేట్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో/కళాశా లల్లో చేర్పిస్తున్నారు. అక్కడ మంచి చదువు, క్రమశిక్షణ, సౌకర్యాలు ఉంటాయి అనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను దూరంగా పంపిస్తున్నారు. కానీ, ఈ ఆశలు వాస్తవ పరిస్థితుల్లో ఎంతవరకు నెరవేరుతున్నాయి అనే ప్రశ్న అత్యంత ఆందోళన కలిగిస్తోంది.

### హాస్టళ్లలో పోషకాహార పరిస్థితి — వాస్తవ దృశ్యం

చాలా హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై అనేక అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం మీకడుపు నింపే భోజనం అందించడం ద్వారా పోషకాహారం అందిందని భావించడం పెద్ద తప్పు. శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు సరిపడా అందకపోతే, అది దీర్ఘకాలంలో తీవ్ర మైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పాలు, పెరుగు, గుడ్లు, పప్పులు, పండ్లు వంటి పోషక పదార్థాలు సరైన మోతాదులో అందుతున్నాయా? వంటలో ఉప యోగించే నూనె, కారం, పసుపు వంటి పదార్థాలు నాణ్యమైనవేనా? కల్తీ పదా ర్థాలు ఉపయోగిస్తున్నారా? వంటశాలల్లో పరిశుభ్రత పాటిస్తున్నారా? అనే ప్రశ్న లకు సమాధానాలు చాలా చోట్ల నిరాశ కలిగిస్తున్నాయి. వాస్తవానికి, కొన్ని ప్రైవేట్ సంస్థలు, కాంట్రాక్టర్లు లాభాలకోసం నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు వదిలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందాలని చూస్తూ, పిల్లల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఇది కేవలం వ్యక్తిగత నిర్లక్ష్యం కాదు, ఇది సామాజిక బాధ్యతల పట్ల నిర్లక్ష్యం.

### ఫుడ్ సేఫ్టీ తనిఖీలు – వ్యవస్థలో లోపాలు

ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ హాస్టళ్లను ఎంతవరకు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తు న్నారు అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. నియమాల ప్రకారం తనిఖీలు జరగాలి, కానీ అమలు స్థాయిలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. కొన్ని సంద ర్భాల్లో ఫిర్యాదులు అందినప్పుడు వాటిని పరిష్కార సమయంలో తనిఖీకి ఎప్పు డూ వస్తారో ముందుగానే సమాచారం ఇచ్చి నిర్వహించడం. నమూనాలను సరైన రీతిలో పరీక్షించకపోవడం.అవినీతి కారణంగా తప్పులను కనుగొన్నా చర్యలు తీసుకోకపోవడం. ఈ పరిస్థితులు వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి.

### పోషకాహార లోపం — దీర్ఘకాల ప్రభావాలు

పిల్లల వయసులో పోషకాహార లోపం ఉంటే, అది కేవలం శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక వికాసాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల చదువులో ఏకాగ్రత తగ్గుతుంది. జ్ఞాపకశక్తి బలహీనపడుతుంది. శరీర రోగనిరోధక శక్తి తగ్గు తుంది. దీర్ఘకాలిక రోగాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతాయి. ఇవి అన్ని కలిసి, భవిష్యత్తులో దేశానికి అవసర మైన నైపుణ్యాలున్న, ఆరోగ్యవంతమైన యువతను తగ్గిస్తాయి.

### లైఫ్ స్టైల్ వ్యాధులు — పెరుగుతున్న ప్రమాదం

ఇప్పటి యువతలో డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం, హృదయ సంబంధ వ్యాధులు వంటి లైఫ్ స్టైల్ డిసీజెస్ పెరుగుతున్నాయి. ఇది కేవలం జీవనశైలి వల్ల మాత్రమే కాదు, చిన్నప్పటి నుండి సరైన పోషకాహారం అందకపోవడం కూడా ఒక ప్రధాన కారణం. పిల్లల వయసులో శరీరానికి అవసరమైన పోషకాలు అంద కపోతే, తర్వాత జీవితంలో అది వివిధ రూపాల్లో(కంటి సమస్యలు, హృదయ సమస్యలు,కాలేయ సంబంధ వ్యాధులు) బయటపడుతుంది.

ఫలితంగా, ఉద్యో గంలో స్థిరపడే సమయానికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతూ, మానసిక ఒత్తిడి పెరుగుతుంది. పోషకాహార లోపం ఒక వ్యక్తిగత సమస్య కాదు, ఇది జాతీయ సమస్య. ఈ సమస్యను పరిష్కరించడానికి కేవలం ఒక శాఖ ప్రయత్నం సరి పోదు. సమగ్ర దృష్టితో చర్యలు తీసుకోవాలి. ఫుడ్ సేఫ్టీ అధికారులు హాస్టళ్లలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించాలి. నాణ్యత లోపించిన వారికి కఠిన శిక్షలు విధించాలి.

ప్రతి హాస్టల్‌లో రోజువారీ మెనూ, వాడుతున్న పదార్థాల వివరాలు పబ్లి క్‌గా ప్రదర్శించాలి. వాటి నాణ్యత పరీక్ష నైపుణ్యాలు వినియోగదారులకు తెలియ పరచాలి. తల్లిదండ్రులకు కూడా హాస్టళ్లను సందర్శించే హక్కు ఉండాలి. వారి నిస్వార్థ అభిప్రాయాలను పరిగణనలోకి కచ్చితంగా తీసుకోవాలి. ఈ సమస్యను కేవలం ప్రభుత్వంపై నెట్టివేయడం సరైన విధానం కాదు.

సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాలి. మనం తినే ఆహారం లోపభూయిష్టంగా ఉన్నదని పరిశీలిం చినప్పుడు పౌర సమాజం బాధ్యతయుతంగా సంబంధిత అధికారి దృష్టికి తీసు కెళ్లి, చర్యలకు ఉపక్రమించే వరకు సమిష్టిగా ముందుకెళ్లాలి, ఇలా రెండు మూడు సార్లు కఠినంగా, ప్రలోభాలకు లొంగకుండా పౌర సమాజం ముందుకెళ్తే తరు వాత వాటి తీరు మారుతుంది.

నిజానికి వినియోగ దారుడు తక్షణం మేల్కొనక పోతే జరిగే నష్టం భవిష్యత్తులో మనకు కన్నీటిని అనారోగ్యాన్ని మిగులుస్తుంది. మానవ వనరుల అభివృద్ధి అంటే కేవలం విద్యా ప్రమాణాలను పెంచడం మాత్ర మే కాదు ఆరోగ్యకరమైన, శక్తివంతమైన, సృజనాత్మక యువతను తయారు చేయడం. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పోషకాహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.

# ఆధునిక మహిళ : అస్తిత్వ పోరాటం-అంతర విప్లవం

మహిళ అంటే త్యాగానికి ప్రతిరూపమో, ఓరిమికి నిలువెత్తు నిదర్శనమో అని పొగిడే సంప్రదాయ పడికట్టు పదాల కాలం దాటి పోయాం. నేడు మహిళలు కార్పొరేట్ సామ్రాజ్యాలను శాసిస్తున్నారు, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతున్నారు, సరిహద్దుల్లో తుపాకులు పట్టి దేశాన్ని రక్షిస్తున్నారు. సమాజం ఈ బాహ్య మార్పును చూసి 'ఆధునిక మహిళ' అని మురిసిపోతోంది. కానీ, ఈ బాహ్య విజయాల వెనుక ఎంతటి మానసిక సంఘర్షణ ఉందో, సమాజం ఆమెపై మోపుతున్న కొత్త బాధ్యతల బరువు ఎంతలా నలిపేస్తోందో విశ్లేషిస్తే కానీ అసలు సత్యం బోధపడదు. బాహ్య ప్రపంచంలో సాధిస్తున్న విజయాలు, సంపాదిస్తున్న హోదాలు కేవలం ఒక సామాజిక మార్పు మాత్రమే కాదు, అవి ఆమె అంతరంగంలో జరుగుతున్న ఒక విప్లవాత్మక అస్తిత్వ పరిణామం. ఒక వైపు శతాబ్దాల నాటి అణచివేత సంస్కారాలు, మరోవైపు ఆధునికత తెచ్చిన అపరిమిత స్వేచ్ఛ, ఈ రెండింటి మధ్య నలిగిపోతున్న నేటి మహిళా అంతరంగంలో ఒక తీవ్రమైన సైకలాజికల్, ఫిలాసఫికల్ యుద్ధం నడుస్తోంది. మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం ప్రతి మనిషి ప్రవర్తన వెనుక శతాబ్దాలుగా సమాజం వారి మైండ్‌లో నింపిన 'కండిషనింగ్' (సామాజిక సంస్కారాలు) ఉంటుంది. స్త్రీ అంటే త్యాగం చేయాలి, అణిగిమణిగి ఉండాలి, ఇతరుల ఆనందంలోనే తన ఆనందాన్ని వెతుక్కోవాలి అని చిన్నతనం నుంచే మనసు పొరల్లోకి ఎక్కించారు. కానీ ఇవాళ ఆధునిక విద్య, ఆర్థిక స్వేచ్ఛ... 'నువ్వు కూడా ఒక స్వతంత్ర వ్యక్తివి, నీకూ కలలు ఉన్నాయి' అని ఆమెకు గుర్తు చేశాయి. ఇక్కడే అసలు ఘర్షణ మొదలైంది. ఆధునికత మహిళకు ఆర్థిక స్వేచ్ఛను ఇచ్చింది కానీ, పాత సామాజిక చట్రాల నుంచి విముక్తిని ఇవ్వ లేదు. ఫలితంగా నేటి వర్కింగ్ ఉమెన్‌పై 'డబుల్ డ్యూటీ' భారం పడింది. ఆఫీసులో ఎనిమిది గంటలు మెదడుకు పదును పెట్టి, టార్గెట్లను రీచ్ అయి ఇంటికి రాగానే... మళ్లీ వంటింట్లోకి దూరి వంటపని, ఇల్లు సర్దడం, పిల్లల చదువులు, వృద్ధులైన అత్తమామల లేదా తల్లిదండ్రుల సంరక్షణ అన్నీ ఆమె బాధ్యతలే అవుతున్నాయి. సమాజం మహిళకు 'సూపర్ ఉమెన్' అనే ఒక అద్భుతమైన బిరుదు తగిలించి చేతులు దులుపుకుంది. అటు ఉద్యోగం లోనూ 'నెంబర్ వన్' గా ఉండాలి, ఇటు ఇంట్లోనూ 'ఆదర్శ గృహిణి' గా మార్కులు కొట్టేయాలి. ఈ రెండు పాత్రల మధ్య సమతూకం కుదరక, తనను తాను నిరూపించుకునే తాపత్రయంలో నేటి మహిళ తీవ్రమైన మానసిక ఒత్తిడికి, అలసటకు లోనవుతోంది. మమ్మల్ని దేవతలుగా పూజించవద్దు, సూపర్ ఉమెన్‌గా అలిసిపోయేలా చేయవద్దు... కలలు, పరిమితులు ఉన్న సాధారణ మనుషులుగా చూడమని మాత్రమే మహిళా లోకం కోరుకుంటోంది.

దీనికి తోడు, ఒక ఆధునిక వర్కింగ్ ఉమెన్ తను ఉద్యోగంలో ఎంత ఎదిగినా, ఇంటి వద్ద పిల్లలకు కొద్ది సమయం కేటాయించలేకపోయినా తీవ్రమైన 'గిల్ట్' (నేరభావన)కు లోనవుతోంది. ఇది సమాజం ఆమె మనసుపై రుద్దిన ఒక సైకలాజికల్ ట్రాప్. ఎంత ప్రతిభ చూపించినా, ఉన్నత పదవుల పెంపకంలో అలిఖిత వివక్ష ఎదురవుతూనే ఉంది. పెళ్లి, ప్రసవం అనేవి ప్రకృతి సహజమైన మైలురాళ్లు. కానీ, కార్పొరేట్ ప్రపంచం వీటిని కెరీర్‌కు పడిన 'బ్రేకులు' గా చూస్తోంది. ప్రసవం తర్వాత ఉద్యోగంలోకి తిరిగి వచ్చే క్రమంలో ఎంతోమంది మహిళలు తమ సీనియారిటీని, అర్హత గల పదవులను కోల్పోవాల్సి రావడం వ్యవస్థాగత లోపానికి నిదర్శనం.

తాత్విక కోణంలో చూస్తే, సమాజం స్త్రీని ఎప్పుడూ ఒక తీవ్రమైన అతివాదంలోనే చూసింది. అయితే ఆమెను లక్ష్మిగా, సరస్వతిగా, దుర్గగా 'దేవత'ను చేసి పీఠం మీద కూర్చోబెట్టింది, లేదా కేవలం ఒక భోగవస్తువుగా, శ్రామికురాలిగా చూసింది. కానీ, ఈ రెండు కోణాల్లోనూ ఆమెకు దక్కనిది ఒకటే: 'మనిషిగా గుర్తింపు'.

ప్రముఖ తత్వవేత్త ఓషో అన్నట్టు— 'స్త్రీ, పురుషులు ఇద్దరూ ఒకే సృష్టి యొక్క రెండు సమాన శక్తులు. ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదు.' స్త్రీ సాధికారత అంటే పురుషుడిపై ఆధిక్యత సాధించడం కాదు, లేదా పురుషుడిలా మారిపోవడం కాదు. స్త్రీ తనలోని సహజసిద్ధమైన 'స్త్రీత్వాన్ని' కోల్పోకుండానే తన అస్తిత్వాన్ని చాటుకోవడం.

ఇక సాంప్రదాయ సమాజం స్త్రీని 'డిపెండెంట్' (ఆధారపడేదానిగా) గా చూసింది. నేటి ఆధునికత ఆమెను 'ఇండిపెండెంట్' (స్వతంత్రురాలిగా) మార్చింది. కానీ, పరమ సత్యం ఎక్కడుందంటే పరస్పర సహకారంలో ఉంది. ప్రకృతిలో ఏదీ ఒంటరిగా మనలేదు. భార్యాభర్తలు లేదా స్త్రీ పురుషులిద్దరూ ఒకరికొకరు పూరకాలు కావాలి తప్ప, పోటీదారులు కాకూడదు. మరోవైపు, టెక్నాలజీ పెరిగి ప్రపంచం చేతిలోకి వచ్చాక భద్రతకు కొత్త ముప్పులు వచ్చాయి. సోషల్ మీడియాలో ట్రోలింగ్, డీప్‌ఫేక్ టెక్నాలజీతో ఫోటోల మార్ఫింగ్, సైబర్ వేధింపులు ఆధునిక మహిళను నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పూర్వం వీధిలోకి రావడా నికి భయపడే పరిస్థితి ఉంటే, నేడు స్మార్ట్‌ఫోన్ ఆన్ చేయాలన్నా గుండె జారే వాతావరణం కనిపిస్తోంది. ఇది శారీరక భద్రత కంటే ఆమె మానసిక ప్రశాంతతను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. ఈ సమస్యలన్నింటికీ కేవలం చట్టాలు, కోర్టులు మాత్రమే పరిష్కారం చూపలేవు. మూలాల్లో మార్పు రావాలి. సమస్య మనస్సుల్లో, ఆలోచనలో ఉన్నప్పుడు పరిష్కారం కూడా అక్కడే వెతకాల్సిన అవసరం ఉంది.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఆధునిక మహిళ ప్రయాణం ఇవాళ సంకెళ్ల నుంచి స్వేచ్ఛవైపు సాగుతోంది. కానీ ఆ స్వేచ్ఛ కేవలం ఆర్థిక పరమైనదిగా మిగిలిపోతే అది పూర్తి సాధికారత అనిపించుకోదు. బాహ్య ప్రపంచపు విజయాలతో పాటు అంతర్గతంగా ఒత్తిడిలేని, గిల్ట్ లేని, ఆత్మ విశ్వాసంతో కూడిన మనస్సే నిజమైన స్వేచ్ఛ. 'రెక్కలు కత్తిరించి నన్ను ఎగరమంటే ఎలా..? గగనమంతా నాదే అన్నప్పుడు నాకు కావలసింది సానుభూతి కాదు, కాస్త సహకారం, అంతకుమించిన గుర్తింపు..!' ఇది ప్రస్తుతం మహిళలకు కావాల్సినది. స్త్రీ సాధికారత అంటే పురుషాధిక్యతపై చేసే యుద్ధం కాదు. ఇద్దరు కలిసి, సమాన గౌరవంతో, ఒకరికొకరు తోడుగా నవ సమాజ నిర్మాణంలో అడుగులు వేయడం. బాహ్య ప్రపంచపు చీకట్లను చట్టాలతో గెలవొచ్చు...కానీ అంతరంగపు సంకెళ్లను తాత్వికమైన ఎరుకతో, మనోబలంతోఛేదించగలం..! ఆ అడుగులకు అడ్డు పడకుండా, తోడుగా నిలిచే మనసులున్నప్పుడే ఈ సమాజం నిజమైన ఆధునిక సమాజం అవుతుంది. ఆ మార్పు మన ఇళ్ల నుంచే, మొదలు కావాలి..!

కస్తూరి దారా
jannukastoori@gmail.com

# ప్రపంచ శాంతి కోసం మహిళా లోకం

చరిత్రలో ప్రపంచ శాంతి, నిరాయుధీకరణ కార్యక్రమాలలో మహిళలు ముందు వరుసలో ఉన్నారు. మహిళలు శాంతి కోసం కృషి చేస్తున్నప్పటికీ, వారికి దక్కాల్సినంత గుర్తింపు, శ్రద్ధ అరుదుగా లభిస్తున్నాయి. తరతరాలుగా, సాయుధ పోరాటాలలో మహిళల పాత్ర కేవలం వారి కుమారులు, భర్తలు, సోదరులు యుద్ధానికి వెళ్ళినప్పుడు శోకసముద్రంలో మునిగిన మహిళల పాత్ర వెలకట్టలేనిది, హృదయవిదారకమైనది. యుద్ధాల్లో పాల్గొంటున్న కుటుంబ సభ్యుల త్యాగాలు మరువలేనివి. సైనికులుగా వారు తమ ప్రాణాలను పణంగా పెడతారు. అక్కడ వారు యుద్ధంలో పాల్గొంటే ఇక్కడ ఇంట్లో మహిళలు మానసిక క్షోభకు గురికావడం జరుగుతుంది. మిలిటరీ ఆయుధాలు, అణ్వాయుధాల వినియోగంతో ఇరుపక్షాల సైనికులు గాయపడడం లేదా ప్రాణాలు కోల్పోవటం జరుగుతుంది. ఇలాంటి యుద్ధాలు, సంఘర్షణ సమయాల్లో మహిళల పాత్రలో గణనీయమైన మార్పును గుర్తు చేయడానికి, ప్రతి సంవత్సరం మే 24న అంతర్జాతీయ శాంతి, నిరాయుధీకరణ మహిళా దినోత్సవం పాటిస్తున్నాం. అణ్వాయుధాల ముప్పు లేని ప్రపంచం కోసం మహిళల గళాన్ని గౌరవించే రోజు ఇది.

**సైనికవాదానికి వ్యతిరేకంగా మహిళల పోరాటం:**

ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఒక నిర్దిష్ట ఇతివృత్తంతో జరుపుకుంటారని ఇక్కడ ప్రస్తావించడం ముఖ్యం. 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం కోసం స్వీకరించిన ఇతివృత్తం మహిళలు, బాలికలందరికీ హక్కులు, న్యాయం, కార్యాచరణ. మే 24వ తేదీన జరిగే ఈ కార్యక్రమం, ప్రత్యేకంగా సైనికవాద వ్యతిరేకత మరియు సైనికీకరణ నిర్మూలనకు అంకితమైన ఒక ప్రత్యేక దినంగా పనిచేస్తుంది. ఈ రోజున సైనికవాదానికి వ్యతిరేకంగా పోరాటానికి నాయకత్వం వహిస్తున్న ప్రపంచవ్యాప్త మహిళల వారసత్వాన్ని గౌరవిస్తుంది. శాంతివాద స్త్రీవాదులు ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజాలపై ఆయుధాల వల్ల కలిగే రోజు వారీ ముప్పును, ప్రభావాన్ని అంతం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మహిళల సందేశం స్పష్టంగా, గట్టిగా వినిపిస్తోంది; ప్రపంచ సవాళ్లకు హింస ఒక పరిష్కారమని ఎవరూ అంగీకరించరు. మనందరం మహిళలతో కలిసి శాంతియుత ప్రపంచం కోసం కృషి చేయాలి. ఈ రోజున బహిరంగ చర్చలు, ప్రచురణలు, శాంతి ర్యాలీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు, కార్యశాలలు, చలనచిత్ర ప్రదర్శనలు వంటి కార్యక్రమాలను చేపట్టాలి.

**(మే 24న అంతర్జాతీయ శాంతి మరియు నిరాయుధీకరణ కోసం మహిళా దినోత్సవం సందర్భంగా)**

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై జనసేన పార్టీ కేసులు పెట్టడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యవాదులను భయభ్రాంతులకు గురిచేయడమేనని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చాడ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


ఫారం-6

ప్రాథమిక ప్రకటన

(తెలంగాణ సవరణ చట్టం 2016లోని చాప్టర్ III ఎ లోని 10 ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10 ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ

గెజిట్ నెం. 22/2006 తేది: 13.05.2026
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. G4/4808/2025 తేది: 08.05.2026
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A)
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.B/07/2021, తేది: 28.04.2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలము చిన్నకొండూర్ గ్రామములో విస్తీర్ణం ఎ. 9.04 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం పిల్లాయిపల్లి కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.
ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108, I & CAD (LA.R&R/A2) Department, Date: 31.10.2017 ద్వారా పిల్లాయిపల్లి కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన పారదర్శకత మరియు) - చట్టం (బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కున్యాయ 2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియుచాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.
ఇట్టిప్రాజెక్టు పునరావాసం మరియు పునరుపాది కల్పనకు అదనపు కలెక్టర్ భువనగిరి గారిని యాదాద్రి (రెవెన్యూ)గా నియమించనైనది (అడ్మినిస్ట్రేటర్) కార్యనిర్వాహకునిగా కావున పైన తెలిపిన, పిల్లాయిపల్లి కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలము చిన్న కొండూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.9.04 1/2 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూలు

జిల్లా: యాదాద్రి-భువనగిరి మండలం: చౌటుప్పల్ గ్రామం: చిన్నకొండూర్

| సర్వే నెం./ భూమి స్వభావం హక్కు స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | విస్తీర్ణం ఎ.గుం॥లు | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | చెట్లు/ కట్టడములు | వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1178 ఖుష్కి/ పట్టా 0-08 | 0-08 | కుంట్ల మంజుల భర్త యాదిరెడ్డి | కుంట్ల మంజుల భర్త యాదిరెడ్డి | -- | -- |
| 1174 ఖుష్కీ/ పట్టా 0.39 | 0.14 | తీగల జంగారెడ్డి తండ్రి మల్లారెడ్డి | తీగల జంగారెడ్డి తండ్రి మల్లారెడ్డి | -- | -- |
| | 0.23 | తీగల సింధు తండ్రి భూపాల్ రెడ్డి | తీగల సింధు తండ్రి భూపాల్ రెడ్డి | -- | -- |
| 1173 ఖుష్కీ/ పట్టా 1.14 | 0.02 | రోడ్డు | రోడ్డు | -- | -- |
| | 0.14 | తీగల భూపాలెడ్డి తండ్రి మల్లారెడ్డి | తీగల భూపాల్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | -- | -- |
| | 0.31 | తీగల జంగారెడ్డి తండ్రి మల్లారెడ్డి | తీగల జంగారెడ్డి తండ్రి మల్లారెడ్డి | -- | -- |
| | 0.09 | తీగల బాలరెడ్డి తండ్రి మల్లారెడ్డి | తీగల బాలరెడ్డి తండ్రి మల్లారెడ్డి | -- | -- |
| 1172 ఖుష్కీ/ పట్టా 0.36 | 0.36 | మేకల బాలు రెడ్డి తండ్రి బాల్‌రెడ్డి | మేకల బాలు రెడ్డి తండ్రి బాల్ రెడ్డి | -- | -- |
| | | రమిడి యాదమ్మ భర్త మల్లారెడ్డి | రమిడి యాదమ్మ భర్త మల్లారెడ్డి | -- | -- |
| 1089 ఖుష్కి/ పట్టా 0-01 1/2 | 0.01 1/2 | రోడ్డు | రోడ్డు | -- | -- |
| 1088 ఖుష్కి/పట్టా 0-03 | 0-01 1/2 | దేవరకొండ రాములు తండ్రి చంద్రయ్య | దేవరకొండ రాములు తండ్రి చంద్రయ్య | -- | -- |
| | 0-01 1/2 | దేవరకొండ లక్ష్మ య్య తండ్రి చంద్రయ్య | దేవరకొండ లక్ష్మ య్య తండ్రి చంద్రయ్య | -- | -- |
| 988 ఖుష్కి/ పట్టా 0.06 | 0-06 | దాడి మంజుల భర్త శ్రీనివాస్ రెడ్డి | దాడి మంజుల భర్త శ్రీనివాస్ రెడ్డి | -- | -- |
| 901 ఖుష్కి/పట్టా 1-11 | 0-26 | ఎలకరాజు ఆంజనేయులు తండ్రి స్వామి | ఎలకరాజు ఆంజనేయులు తండ్రి స్వామి | -- | -- |
| | 0.25 | ఎలకరాజు సత్యనారాయణ తండ్రి స్వామి | ఎలకరాజు సత్యనారాయణ తండ్రి స్వామి | -- | -- |
| 897 ఖుష్కి/ పట్టా 0-09 | 0-09 | ఆదిమూలం శంకరయ్య తండ్రి వీరయ్య | ఆదిమూలం శంకరయ్య తండ్రి వీరయ్య | -- | -- |
| 878 ఖుష్కి/ పట్టా 0-08 | 0.08 | గొపనబోయిన ముత్తమ్మ భర్త బీరయ్య | గొపనబోయిన ముత్తమ్మ భర్త బీరయ్య | -- | -- |
| 846 తరి/ పట్టా 0.01 | 0-01 | దోనూరు సంజీవ రెడ్డి తండ్రి రాంరెడ్డి | దోనూరు సంజీవ రెడ్డి తండ్రి రాంరెడ్డి | -- | -- |
| 753 ఖుష్కి/ పట్టా 0.34 1/2 | 0.34 1/2 | సైమడ్ ల్యాబ్స్ | సైమడ్ ల్యాబ్స్ | -- | -- |
| 733 ఖుష్కి/ పట్టా 1-07 | 1-07 | న్యూ ఎక్సల్ ల్యాబ్స్ | విజన్ టెక్ ల్యాబ్స్ | -- | -- |
| 734 ఖుష్కి/పట్టా 0-19 | 0-02 | సిస్ ట్రాన్స్ ఫార్మా లాబ్ | పుసపర్తి ఆశోక్ తండ్రి శ్రీనివాస్ | -- | -- |
| | 0-02 | | పుసపర్తి లక్ష్మ రెడ్డి తండ్రి రాజిరెడ్డి | -- | -- |
| | 0-02 1/4 | | పొద్దుతూరి నాగేశ్వరావు తండ్రి వీరభద్రం | -- | -- |
| | 0-02 | | వాంచరత్నకార్ రెడ్డి తండ్రి సాంబరెడ్డి | -- | -- |
| | 0-02 | | వాంచ సతీష్ రెడ్డి తండ్రి సాంబరెడ్డి | -- | -- |
| | 0-02 1/4 | | వాంచ రఘుపతి రెడ్డి తండ్రి సాంబరెడ్డి | -- | -- |
| | 0-03 | | దూదేకుల ఉసేసయ్య తండ్రి ఖాసీంసాహెబ్ | -- | -- |
| | 0-03 1/2 | | దూదేకుల హాసిన భర్త ఉసేనయ్య | -- | -- |
| 735 ఖుష్కి/పట్టా 0-19 1/2 | 0-02 | సీస్ ట్రాన్స్ ఫార్మా లాబ్ | పుసపర్తి ఆశోక్ తండ్రి శ్రీనివాస్ | -- | -- |
| | 0-02 | | పుసపర్తి లక్ష్మ రెడ్డి తండ్రి రాజిరెడ్డి | -- | -- |
| | 0-02 1/2 | | పొద్దుతూరి నాగేశ్వరావు తండ్రి వీరభద్రం | -- | -- |
| | 0-02 | | వాంచరత్నకార్ రెడ్డి తండ్రి సాంబరెడ్డి | -- | -- |
| | 0-02 | | వాంచ సతీష్ రెడ్డి తండ్రి సాంబరెడ్డి | -- | -- |
| | 0-03 1/2 | | దూదెకుల హాసిన భర్త ఉసేనయ్య | -- | -- |
| | 0-02 1/2 | | వాంచ రఘుపతి రెడ్డి తండ్రి సాంబరెడ్డి | -- | -- |
| | 0-03 | | దూదెకుల ఉసేనయ్య తండ్రి ఖాసీంసాబ్ | -- | -- |
| 623 ఖుష్కి 0-03 | 0-03 | రోడ్డు | రోడ్డు | -- | -- |
| 882 ఖుష్కి/ పట్టా | 0 | నాతి యాదయ్య తండ్రి లాలయ్య | నాతి యాదయ్య తండ్రి లాలయ్య | బోర్లు -2 | -- |
| 1028 ఖుష్కి/పట్టా 0.11 | 0.11 | గుండెబోయిన అంజయ్య తండ్రి మల్లయ్య | గుండెబోయిన ఆంజయ్య తండ్రి మల్లయ్య | -- | -- |
| 1027 ఖుష్కి/పట్టా 0.14 | 0.02 | గుండెబోయిన సత్తయ్య తండ్రి మల్లయ్య | గుండెబోయిన సత్తయ్య తండ్రి మల్లయ్య | -- | -- |
| | 0.02 | గుండెబోయిన వెంకటేషం తండ్రి మల్లయ్య | గుండెబోయిన వెంకటేషం తండ్రి మల్లయ్య | -- | -- |
| | 0.10 | గుండెబోయిన లక్ష్మ య్య తండ్రి మల్లయ్య | గుండెబోయిన లక్ష్మ య్య తండ్రి మల్లయ్య | -- | -- |
| మొత్తం విస్తీర్ణం | 9.04 1/2 | | | | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ), చట్టం 2016 (చట్టం 21/2017) సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిభందనలను అనుసరించి సంబధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సీ), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు /తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ,ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు / అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO NO. 245 /LA/PP/Advt/Pub/2026-27


# ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేట్ చేయూత

## సిఎస్ఆర్ నిధులతో ముందుకొచ్చిన రహేజా, రాంకీ, యశోద సంస్థలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం అయ్యాయి. సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యాశాఖతో రహేజా గ్రూప్, రాంకీ ఫౌండేషన్, యశోద ఫౌండేషన్ ప్రతినిధులు అవగాహన ఒప్పందాలు (ఎంఒయు) కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా రహేజా గ్రూప్ అధ్యక్షుడు నీల్ సి.రహేజా, రాంకీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అల్లా దాక్షాయణి, యశోద గ్రూప్ డైరెక్టర్ గోరుకంటి దేవేందర్ రావు ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రికి అందజేశారు. ఒప్పందాల ప్రకారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్‌లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు తరగతులతో కూడిన కొత్త విద్యా ప్రాంగణ నిర్మాణానికి మొత్తం వ్యయంలో 40 శాతం మేరగా రూ.19.66 కోట్లను రాంకీ సంస్థ భరించనుంది. అలాగే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జెడ్పీహెచ్ఎస్ ఉన్నతీకరణలో భాగంగా ప్రీ ప్రైమరీ నుంచి 5వ తరగతి, ఇంటర్ తరగతుల నిర్మాణానికి అవసరమైన మొత్తం వ్యయంలో 40 శాతం అంటే రూ.10.40 కోట్లను రాంకీ ఫౌండేషన్ అందించనుంది. రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యా సదుపాయాల నిర్మాణం కోసం అవసరమైన రూ.50. 50 కోట్ల వ్యయాన్ని రహేజా గ్రూప్ పూర్తిగా భరించనుంది. మరోవైపు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ సుభాష్‌నగర్ ఎంపీపీఎస్‌లో ప్రీ ప్రైమరీ, 6వ, 7వ తరగతుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన రూ.12.20 కోట్లను యశోద హాస్పిటల్స్ అందించనుంది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) చైర్మన్ సి.శేఖర్ రెడ్డి, తెలంగాణ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి గణపతి రెడ్డి పాల్గొన్నారు.

# నేడు గిరిప్రసాద్ 29వ వర్ధంతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** నేటి సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను దశాబ్దాల క్రితమే అంచనా వేసి ప్రజలకు వివరించిన మార్క్సిస్టు, తత్వవేత్త కా॥నల్లమల గిరిప్రసాద్. రాజకీయాల్లో పెరగనున్న ధన ప్రభావం, నిలకడ లేనితనం, రాజకీయ నేతలు విశ్వసనీయత కోల్పోవడం తదితర విషయాలను 90 దశకంలోనే ప్రజలకు వివరించిన మేధావి. ఒక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా తుది శ్వాస వరకు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహోన్నతుడు గిరిప్రసాద్. ఖమ్మం జిల్లా మధిర మండలంలోని తొండల గోపవరం గ్రామంలో 1931 ఏప్రిల్ ఆరున రైతు కుటుంబంలో జన్మించాడు. ప్రాథమిక విద్య అనంతరం మద్రాస్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తూ అప్పటి నిజాం రాజ్యంలో జరుగుతున్న ఆగడాలు, నిరంకుశ విధానాలు అదే సమయంలో ఆంధ్రమహాసభ సాగిస్తున్న ఉద్యమం గురించి తెలుసుకుని మద్రాస్ నుంచి స్వగ్రామానికి చేరుకున్నాడు. 1947లో ఆంధ్ర మహాసభలో చేరి గ్రామ రక్షణ దళాల్లో పని చేసిన గిరిప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. గిరిదళం పేరుతో ఉన్న సాయుధ దళానికి నేతృత్వం వహిస్తూ వేలాది ఎకరాల భూములను పేదలకు పంచి గ్రామ రాజ్యాలను స్థాపించారు. గిరిదళం పేరు చెబితే పోలీసుల వెన్నులో వణుకు పుట్టేది. సాయుధ పోరాటం తర్వాత 1953లో ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1962లో ఖమ్మం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికై శాసనసభ వేదికగా ఒక గొప్పవక్తగా గిరిప్రసాద్ పేరొందారు. ముఖ్యంగా గిరిప్రసాద్ అధ్యయనం చేయడంలో దిట్ట. ప్రతి అంశాన్ని సిద్ధాంతానికి అన్వయిస్తూ పరిష్కార మార్గాన్ని చూపే అతి కొద్ది మంది వ్యక్తుల్లో గిరిప్రసాద్ ఒకరు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి పోరాట మార్గంలో పరిష్కార మార్గాన్ని అన్వేషించే వారు. ప్రస్తుతం నెలకొన్న రాజకీయాల్లో ఆర్థికపరమైన విషయాలను 1990 దశకంలో జరిగిన అనేక సమావేశాలు, సభల్లో ప్రజలకు వివరించే వారు. ధన ప్రభావం పెరిగిన తర్వాత కమ్యూనిస్టుల ప్రభావం క్రమేపి తగ్గవచ్చునని నిరంతరం ప్రజల మధ్య గడపడం ద్వారా బలోపేతానికి కృషి చేయాలని ఆయన పలు సందర్భాల్లో సూచించారు. మత ఉన్మాద చర్యలను ఆయన పలు సందర్భాల్లో ఉటంకిస్తూ మతం రాజకీయాల్లోకి చొప్పిస్తే ఉన్మాదులు రాజ్యమేలే పరిస్థితి ఉందని హెచ్చరించే వారు. ప్రస్తుతం దేశంలో ఇప్పుడు నెలకొన్న పరిస్థితులు ఆనాటి గిరిప్రసాద్ మాటలు అద్దంపట్టేవి. 1978లో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. రాష్ట్రంలోని సమస్యలు, పాలకుల విధానాలపై ఆయన నిరంతరం తన ప్రకటనలతో స్పందించే వారు. ముఖ్యంగా ఎన్‌టి రామారావు పాలన కాలంలో గిరిప్రసాద్ ప్రకటనల కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూసేవారంటే అతిశయోక్తి కాదు. 1992లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన ఆయన పార్లమెంటులో సిపిఐ పక్ష నాయకునిగా పని చేశారు. జాతీయ సమితి ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గిరిప్రసాద్ తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేస్తూ 1997 మే 24న మరణించారు. గిరిప్రసాద్ ఆశయం మహోన్నతమైంది. కమ్యూనిస్టుల అవసరం పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో గిరిప్రసాద్ ఆశయ సాధనలో ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే సరైన నివాళి.

### దండి సురేష్ పిలుపు

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభ ఈనెల 24న ఉదయం తొమ్మిది గంటల గిరిప్రసాద్ భవన్‌లో జరుగుతుందని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడంతో పాటు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. వర్ధంతి సభలో పాల్గొని మహనీయునికి నివాళులర్పించాల్సిందిగా కమ్యూనిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆయన కోరారు.

# ఫ్యూచర్ సిటీ దేశానికే దిక్సూచి

## టిపిసిసి అధ్యక్షుడి నియామకం, నిర్ణయం అధిష్ఠానానిదే
## టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్ఎస్‌కు దూరదృష్టి లేకపోవడంతో గతంలో హైదరాబాద్ పరిధిని విస్తరించలేదని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంఎల్‌సి బి.మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి అవసరం లేదని మాజీ మంత్రి హరీష్ రావు భావిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రతిపక్షాలు నిర్మాణాత్మక దృక్పథంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. గాంధీ భవన్‌లో శనివారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మహేశ్ కుమార్ గౌడ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. హైదరాబాద్ నగర విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి రాష్ట్ర పురోగతికి కీలకమని, ఫ్యూచర్ సిటీ దేశానికే దిక్సూచి అవుతుందని, నగర విస్తరణ జరిగితేనే అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన సహకారంలో వివక్ష కనిపిస్తోందన్నారు.

**ఓట్లను తొలగించాలని చూస్తే అడ్డుకుంటాం**

ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) పేరుతో అక్రమంగా ఓట్లను తొలగించాలని చూస్తే అడ్డుకుంటామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు. బెంగాల్‌లో 30 లక్షల ఓట్లు చేర్చి 90 లక్షల ఓట్లు తొలగించారని, ఇటీవల ఆ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి 30 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిపోయిందని ఆయన పేర్కొన్నారు.

**నిర్ణయం అధిష్టానానిదే**

టిపిసిసి అధ్యక్షుడి మార్పు విషయంలో తుది నిర్ణయం అధిష్టానానిదేనని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. తనను సరైన వ్యక్తిగా భావించినందుకే టిపిసిసి అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించారని, ఏఐసిసి దృష్టిలో తాను ఉత్తమంగా పనిచేస్తున్నానని అన్నారు. తన పనితీరును సిఎం, పార్టీ కార్యకర్తలే అంచనా వేయాలని ఆయన అన్నారు. టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుల పేర్లను ఇప్పటికే ఏఐసిసికి పంపించామని, త్వరలోనే అధికారిక ప్రకటన ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. తనపై వస్తున్న రాజకీయ ఆరోపణలపై స్పందిస్తూ, సరైన సమయంలో అందరికీ సమాధానం తెలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియాపై స్పందిస్తూ, అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ మీడియాకు ఉందని, తాను పత్రికా స్వేచ్ఛను గౌరవించే వ్యక్తినని తెలిపారు. గాంధీ భవన్ ట్రస్ట్‌కు సంబంధించిన వ్యవహారాలను ఒకే ఛానెల్ ప్రచారం చేస్తే అది ప్రామాణికతకు ప్రమాణం కాదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటే తెలంగాణ భవిష్యత్తును అడ్డుకున్నట్లే..

## బిఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ధ్వజం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిర్మాణాత్మక విమర్శలు చేయాలని, కానీ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే విధంగా రాజకీయాలు చేయొద్దని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు చేశారు. రాజకీయాలు తాత్కాలికమని, రాష్ట్ర ప్రయోజనాలు మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. సిఎల్‌పి కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి.. బీఆర్ఎస్ ఇంకా ఎన్నికల ఫలితాల నుంచి బయటకు రాలేదని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా టి.హరీష్ రావు చేసిన 'భారత్ ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం' అన్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ' ఒక ప్రాంతానికో, ఒక ప్రభుత్వానికో పరిమితమైన ప్రాజెక్టు కాదని, తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికగా అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాత ప్రాజెక్టులను రద్దు చేస్తే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించిన మంత్రి.. గతంలో ప్రారంభమైన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను ఉదాహరణగా ప్రస్తావించారు. ప్రభుత్వాల మార్పు జరిగినా అభివృద్ధి ప్రాజెక్టులు కొనసాగడమే రాష్ట్ర పురోగతికి కారణమని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనుకునే అంతర్జాతీయ సంస్థలకు ప్రతిపక్ష ప్రకటనలు ప్రతికూల సంకేతాలు పంపే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పెట్టుబడి వాతావరణాన్ని దెబ్బతీయడంతో పాటు యువత ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. అలాగే ఫార్మాసిటీపై వస్తున్న ప్రచారాన్ని కూడా ఖండించారు. ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని, ఇప్పటికే ఈ విషయాన్ని న్యాయస్థానానికి తెలియజేశామని వెల్లడించారు. గతంలో సేకరించిన భూముల్లో 'లైఫ్ సైన్సెస్ పార్క్'ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాలుష్యరహిత పరిశ్రమల ఏర్పాటే ప్రభుత్వ లక్ష్యమని, 'గ్రీన్ ఫార్మా' విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి హిందుత్వాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, మత రాజకీయాలు, దొంగ ఓట్లతో అధికారంలోకి వస్తోందని విమర్శించారు. రాజ్యాంగం దేశ ప్రజలకు కవచంలాంటిదని, మహాభారతంలో కర్ణుడికి కవచ కుండలాలు ఎలా రక్షణగా నిలిచాయో ప్రజలకు రాజ్యాంగం కూడా అటువంటిదేనని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి 300 ఎంపి సీట్లు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేపట్టిన సంవిధాన్ బచావ్ కార్యక్రమం దేశ భవిష్యత్తుకు కీలకమని అన్నారు. గాంధీ కుటుంబం దేశ అభివృద్ధి కోసం పని చేసిందని, అధికార దాహం కోసం కాదన్నారు. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ గెలవాలని, ఎపిలో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సాధ్యమవుతాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తన వ్యక్తిగత జాగీరు కాదని, తాను పార్టీకి చిన్న కార్యకర్తనని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే దేశం, రాజ్యాంగం సురక్షితంగా ఉంటాయని తెలిపారు.



# 'సర్'తో ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోవద్దు: కోదండరామ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) వల్ల రాష్ట్రంలో ఏ ఒక్క పౌరుని ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని టిజెఎస్ శ్రేణులకు సూచించారు. హైదరాబాద్‌లోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో కోదండరామ్ అధ్యక్షతన శనివారం టిజెఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ప్లీనరీలో ప్రకటించిన 20 తీర్మానాల అమలుపై కార్యాచరణను రూపొందించుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ ప్రక్రియపైన పార్టీ లోతైన దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ ఈ సమావేశంలో టిజెఎస్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, గోపగాని శంకర్‌రావు, పల్లె వినయ్, నిజ్జన రమేష్, ఆశప్ప, ముక్కర రాజు, నాయకులు సయ్యద్ సలీం పాషా, మాసంపల్లి అరుణ్ కుమార్,రావుల లక్ష్మి , ఆకుల శ్రీనివాస్, ఎం.నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాలతో పాటు సాధికారత కల్పించే 'రోజ్‌గార్ మేళా'



## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** యువతను ఉద్యోగార్థులుగానే కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలతో పాటు సాధికారత కల్పించే వేదికగానే 'రోజ్‌గార్ మేళా' కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపకల్పన చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 19వ విడత 'రోజ్‌గార్ మేళా' కార్యక్రమం శనివారం సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వంలోని ఆరు శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన 218 మంది యువతీయువకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 నుంచి నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళాల ద్వారా లక్షలాది మంది యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అన్ని శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేస్తూ ఉపాధి అవకాశాలను విస్తరిస్తోందన్నారు. కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి అవకాశమే కాకుండా దేశానికి రెండు నుంచి మూడు దశాబ్దాల పాటు సేవ చేసే బాధ్యత అని అన్నారు. ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అలాగే తమ కోసం ఎన్నో త్యాగాలు చేసిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా, వారి వృద్ధాప్యంలో అండగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఒకేసారి నిర్వహించిన 19వ విడత రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



# యువ ప్రతిభ గుర్తింపునకు యువజన క్రీడా వారోత్సవాలు

## గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ముగింపు వేడుకలు
## ఉద్యోగ నియామక పత్రాలు, మెడల్స్, ప్రశంసా పత్రాల ప్రదానం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండి కమిషనర్ యూత్ సర్వీసెస్ డాక్టర్ డాక్టర్ ఏ.సోనీ బాలాదేవితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన యువతకు నియామక పత్రాలను అందజేయడంతో పాటు, మే 21న నిర్వహించిన స్పోర్ట్స్ డే పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు ప్రదానం చేశారు. అలాగే ఆరు రోజుల పాటు నిర్వహించిన వివిధ క్రీడా, సాంస్కృతిక, యువజన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జాబ్ మేళాల్లో భాగస్వామ్యమైన పలు సంస్థల ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ మట్టిలో మాణిక్యాల్లాంటి ప్రతిభావంతులైన యువత దాగి ఉన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 1 నుంచి 11వ తేదీ వరకు జిల్లా కేంద్రాల్లో ఘనంగా జాబ్ మేళాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సేవల శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్, స్పోర్టర్స్ అథారిటీ డైరెక్టర్ భాషా, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, 'డీట్ 'డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, టాస్క్ సిఇఒ నితిన్ రెడ్డితో పాల్గొన్నారు.


GHMC
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

NIT No. 03/EE/Circle-34/GZ/GHMC/2026-27, తేది: 21.05.2026, పని పేరు: బక్రీద్ పండుగ దృష్ట్యా పౌర సౌకర్యాల కల్పనకు సంబంధించిన 2 పనులు, అంచనా విలువ / ఇసివి: రూ.8.40 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం: 2 పనులు ప్రారంభం 21.05.2026 మ.3:00గం.ల నుండి / ఆఖరి తేది: 25.05.2026 ఉ.10:30గం.ల వరకు, అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-34, జి.జెడ్, జిహెచ్‌ఎంసి, అబిడ్స్. ఫోన్ నెం. 7993360287. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://tender.telangana.gov.inలో చూడవచ్చు. కమిషనర్, జిహెచ్‌ఎంసి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-34, (జిజెడ్), జిహెచ్‌ఎంసి.

DIPR R.O. No. : 2895-PP/CL/ADVT/2026-27, Date: 23-05-2026

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, హుస్నాబాద్.
(సిద్దిపేట జిల్లా)
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT నెం. E1/32/2026-27, మొత్తం పనుల సంఖ్య: SBM-1 పని, బిడ్ దాఖలుకు ప్రారంభ తేది మరియు సమయం: 25.05.2026 ఉ.11:00గం.లకు, బిడ్ దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం: 03.06.2026 ఉ.11:00గం.ల వరకు, బిడ్ తెరచు తేది మరియు సమయం: 03.06.2026 ఉ.11:00గం.లకు. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in/ లో చూడవచ్చు. ఫోన్ నం. 8008559308, 9505507243, 9505507244. nphusnabad@gmail.com.

సం/- కమిషనర్, హుస్నాబాద్ మున్సిపాలిటీ.

DIPR R.O. No. : 2916-PP/CL/ADVT/2026-27, Date: 23-05-2026

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, నాచారం సర్కిల్-8, ఎంఎంసి.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీస్

NIT No. 7/MMC/NC-8/EE/2026-27, తేది: 23.05.2026

క్ర.సం.1, NIT No. 7/MMC/NC-8/EE/2026-27, తేది: 20.04.2026, పని పేరు: ఎంఎంసి, నాచారం సర్కిల్-8లో 02 అభివృద్ధి పనులు, మొత్తం విలువ: రూ.34.50లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 25.05.2026 మ.3:00గం.లకు, బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 01.06.2026 మ.3:00గం.ల వరకు, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 01.06.2026 మ.3:00గం.ల వరకు, ప్రైస్ బిడ్ ప్రారంభ తేదీ: 01.06.2026 మ.3:00గం.లకు, అధికారి పేరు &చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాచారం సర్కిల్-8, ఎంఎంసి, ఇసిఐఎల్, హైదరాబాద్. ఫోన్ నెం. 8790374055. మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.inలో చూడవచ్చు & వివరణాత్మక కొటేషన్లను జిహెచ్‌ఎంసి వెబ్‌సైట్ https://ghmc.gov.in నుండి పొందవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాచారం సర్కిల్-8, ఎంఎంసి.

DIPR R.O. No. : 2953-PP/CL/ADVT/2026-27, Date: 23-05-2026

## అగ్ని ప్రమాదంలో రైతు మృతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండ లంలోని రేపాకపల్లి గ్రామానికి చెందిన చాగర్ల చంద్రమొగిలి వరి గడ్డి పొలంలో వరి కోయలను తగలబెడుతున్న క్రమంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందడం బాధాకరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటన ప్రదేశానికి వెళ్లి మృత దేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు వరి పొలాలలో గడ్డిని కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి అగ్నిప్రమాదాలు ప్రాణ నష్టం కలిగించే ప్రమాదం ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఇట్టి విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. బాధితుడికి ప్రభుత్వ నుండి న్యాయం జరిగే విధంగా చూస్తానని తెలిపారు. రైతులు వరి కోయాలను తగలబెడుతున్న క్రమంలో జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం నర్సింగాపూర్ గ్రామంలో అనిశెట్టి నర్సయ్య, అనారోగ్యం కారణంగా మరణించగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య, రేగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో రైతు మృతి



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో వడ దెబ్బతో రైతు మృతి సంఘటన స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని రామచంద్రునిపేట (సంఘంపెల్లి) గ్రామానికి చెందిన ఊటుకూరి సోమిరెడ్డి (78) నిన్న శుక్రవారం పూరేడిపల్లి శివారులో తన పొలం వద్దకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి రాలేదు కుటుంబ సభ్యులు అరా తీసేలోపు శనివారం పూరేడుపల్లి గ్రామ నివాసి ఉదయం ఆవులను ఎడ్లను తోలుకొని వెళ్తుంటే సోమిరెడ్డి పొలం వద్దా శవంగా కనిపించగానే గ్రామ ప్రజలకు సమాచారం అందించారు సోమిరెడ్డి కి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. సోమిరెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీస్ శాఖ దర్యాప్తు చేస్తున్నారు.

## 25న పోగుల శ్రీనివాస్ స్థూపావిష్కరణ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పని చేసిన పోగుల శ్రీనివాస్ స్తూపావిష్కరణ కార్యక్రమం ఈనెల 25న రాజోలు గ్రామంలో జరుగుతుందని పార్టీ గ్రామ కార్యదర్శి బస్వ కొమరయ్య తెలియజేశారు. విద్యార్థి దశ నుండి సిపిఐ లో మూడు దశాబ్దాలుగా పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ గత సంవత్సరం అస్వస్థతతో మరణించగా ప్రథమ వర్ధంతి సందర్భంగా రాజోలు గ్రామంలో స్థూప ఆవిష్కరణ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, పతాకావిష్కరణ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి చేస్తారు. కాబట్టి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇంటింటికీ దరఖాస్తులు అందజేస్తున్న సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సంక్షేమ పథకాల దరఖాస్తులను వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి నేతృత్వంలో సిపిఐ నాయకత్వ బృందం ఇంటింటికి తిరుగుతూ ఉచితంగా దరఖాస్తులు అందజేశారు. శనివారం మండల కేంద్రంలో ఈనెల26 న ఈ దరఖాస్తు ఫారం లు నింపుకొని ఎంపీడీవో గారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపుటకు గాను ప్రతీ ఒక్కరూ ఈ దరఖాస్తు పట్టుకొని రావాలని కోరుతూ గౌడ కాలనీలో పలువురు మహిళలకు దరఖాస్తులు అందజేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ప్రధానంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఒక్క మహిళకు నెలకు 2500 రూపాయలు చొప్పున ఇస్తామన్నారు . అదేవిధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి నెలకు 4 వేల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు స్థలాలు లేని వారికి స్థలాలు స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామనీ, రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు రాజీవ్ యువ వికాసం కింద ఆర్థిక సహాయం కావాలని అనుకునే వారికి ఈ దరఖాస్తులో ఆప్షన్ పెడుతూ దరఖాస్తులను ఉచితంగా ఇంటింటికి అందజేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య మండల నాయకులు పరికి కోర్నెల్ , మామిళ్ల పెద్ద ఐలయ్య , వైనాల జంపయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రభుత్వంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి అభివృద్ధి పనులు, సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసి మాజీ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్గి రాజేస్తున్న 'మే' ఎండలు




### సూర్యుడి ప్రతాపం.. జిల్లాలన్నీ హీట్ జోన్లో..
### 46 డిగ్రీల ఫైర్.. జనం విలవిల..

**ప్రజాపక్షం/హనుమకొండ:** ఉగ్ర భానుడు ఉమ్మడి వరంగల్ పై నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. మే నెల చివరి వారంలో ఉష్ణోగ్ర తలు 46 డిగ్రీలు దాటడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిర వుతున్నారు. మధ్యాహ్నం వేళ రహదారులు నిర్మా నుష్యంగా మారగా, వడగాలులతో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. బుధ, గురు,శుక్ర,శని వారాలలో పలు జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడంతో మధ్యాహ్నం రహదారులు నిర్మానుష్యంగా మారాయి.ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగు తోంది. ఉమ్మడి వరంగల్ లోని 32 ప్రాంతాల్లో అత్య ధికంగా 42 నుంచి 46.4 డిగ్రీల సెల్సియస్ గా ఉష్ణో గ్రత నమోదైంది. జిల్లాల వారీగా హనుమకొండలో 43.4, వరంగల్లో 44 డిగ్రీల సెల్సియస్ గా ఉంది. అయితే ప్రాంతాల వారీగా అత్యధికంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల లో 46.4, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లిలో 46 డిగ్రీల సెల్సియస్ గా ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. ఉదయం నుంచే మొదలవుతున్న ఎండలతో మధ్యాహ్నం సమయానికి వేడి గాలులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అత్యవ సర పనులు తప్ప ప్రజలు బయట కనిపించలేదు. బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. వడగాలులతో అనారోగ్య సమస్యలు అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడ దెబ్బ, డీహైడ్రే షన్, తలనొప్పి, అలసట వంటి సమస్యలతో ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు, కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉపాధి హామీ పనులు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో పని చేయడం కష్టంగా మారింది. పలు చోట్ల తాగునీటి సమస్య కూడా తీవ్రంగా మారుతోంది.

**ఎండలతో అప్రమత్తంగా ఉండాలి**

**పిల్లలు, వృద్ధులు జాగ్రత్త : డీఎంహెచ్ అప్పయ్య**

ఎండ తీవ్రత, వేడి గాలులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలంతా తగిన జాగ్రతలు తీసుకుంటా అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున పిల్లలు, వృ ద్ధులు, గర్భిణులు, స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఎవరై నా అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎవరూ బయటకు వెళ్లకూడదని, తప్పని సరి పరిస్థితుల్లో వెళ్లాల్సివస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డీహైడ్రేట్ కాకుండా చూసుకోవాలని, తగినంత నీరు తాగాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఎండదెబ్బ బారినపడినా సత్వర చర్యల కోసం 108 అంబులెన్స్ అత్యవసర సేవలను సంప్రదించాలని కోరారు. ప్రతీ ఆరోగ్య కేంద్రం, ఉప కేం ద్రం, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో, గ్రామ పంచాయతీల్లో ఉచితంగా ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**ఎండలతో జాగ్రత్త..**

ఈ ఎండలకు తగు జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రమాదమే. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలి. ఎక్కువ నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలి. పిల్లలు, వృద్ధులు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. బయటకు వెళ్లడం అనివార్యమైతే తలకు తలపాగా లేదా టోపీ కచ్చితంగా ధరించాలి.

## పాఠశాలను పరిశీలించిన కలెక్టర్




**ప్రజాపక్షం/ములుగు:** రామచంద్రపురం గ్రామ పంచాయతీ కోయగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. శనివారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామ పంచాయతీ కోగూడెంలోని జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించి పలు వివరాలపై ఆరా తీవారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించే ప్రతిపాదన దృష్ట్యా గురుకుల విద్యార్థులకు హాస్టల్ వసతి, అదనపు తరగతి గదుల కల్పన, ఇతర మౌళిక సదుపాయాలకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బానోతు రవిచందర్, సిద్దార్థ రెడ్డి, వెంకటేశ్వర్లు, డిఈు రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామ :** మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వయించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్ల వివరాలు ఓపిఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదుచేయాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్‌హాల్‌లో మొక్కజొన్న, ధాన్యం కొనగోళ్లపై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సమీక్ష సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరు లక్షా 32వేల 459 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో ఇప్పటికే లక్షా 23వేల 760 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించామని తెలిపారు. 13వేల 115 మంది రైతుల ఖాతాల్లో 233 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. లక్షా 5వేల 253 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసిచేయడం జరిగిందన్నారు. మొక్కజొన్న కొనుగోలుకు సంబంధించి ఆరు కేంద్రాలు 3వేల 568 మంది రైతుల ద్వారా 17వేల 499 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి16 వేల 323 మెట్రిక్ టన్నులు గోదాంలకు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. మిల్లులకు వచ్చే ధాన్యాన్ని దింపేందుకు సరిపడా హమాలీలను పెట్టుకొని త్వరలో లోడింగ్ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఓపిఎంఎస్ నమోదును ఎప్పటికప్పుడు చేయాలన్నారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ భాస్కర్, మార్క్‌ఫెడ్ డిఎం చంద్రశేఖర్, డిసిఓ కోదండరాములు, డిఎంఓ రామకృష్ణ, అదనపు డిఆర్‌డిఓ నూరుద్దీన్, పౌరసరఫరాల శాఖ డిఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డిసిఎస్ఓ సురేష్‌రెడ్డి, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని తదితరులు పాల్గొన్నారు.

## నేడు యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

### జిల్లావ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు
### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ:** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష2026 నిర్వహణకు జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిలో సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన మెటీరియల్‌ను పరిశీలించడంతో పాటు తాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను తనిఖీ చేశారు. హాల్ టికెట్ నెంబరింగ్, ఇన్విజిలేటర్లు, రూట్ అధికారులు, ఇతర సిబ్బంది విధులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 4,075 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని వెల్లడించారు. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయబడతాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గడియారాలు తీసుకురావద్దని సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి శుభం గాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎం. రెహమాన్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, రూట్ అధికారి భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/మరిపెడ:** అర్హులు అయిన ప్రతీ ఒక్కరికీ ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలనీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడలో మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణా కార్యవర్గ సమావేశానికి ముఖ్య ఆతిథిగా అయన హాజరై మట్లాడుతూ, గత బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఇండ్లు, పెన్షన్ ఇవ్వడంలో తీవ్ర కాలయాపన చేశారనీ, పేదలను మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందనీ, ఇప్పటికైనా అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్, ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వలనీ, కోర్రీలు పెట్టి పేదలను ఇబ్బంది పెట్టొద్దనీ అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బాలకృష్ణ,ఎండి అబ్దుల్ రషీద్, పోలెపాక వెంకన్న,పాల్గోన్నారు.

## కాళేశ్వరంలో అద్భుత శిల్పకళ





### పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా మ్యూజియం
### భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న మ్యూజియంలో శిల్ప సంపద




**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** ఈ నెల 21న సరస్వతి అంత్య పుష్కరాలో భాగంగా కోటి 20 లక్షలతో కాళేశ్వర సరస్వతి పుష్కరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మ్యూజియం భక్తులను సందర్శకులను ఆకర్షిస్తుంది. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు, జగద్గురువు కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. కాళేశ్వరం విశిష్ట శిల్ప సంపదకు ప్రసిద్ధి చెందింది. విష్ణుమూర్తి దశావతార శిల్పాలలో మత్స్య, కూర్మ అవతారాల శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అన్నపూర్ణాదేవి, శైవ ద్వార పాలకులు, మత్స్యయంత్రాన్ని లక్ష్యంగా చేసుకున్న అర్జునుడు, చతుర్ముఖ లింగం వంటి శిల్పాలు కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ఈ శిల్పాలు రాష్ట్రకూట, వేములవాడ చాళుక్య, కళ్యాణి చాళుక్య మరియు కాకతీయుల కాలాలకు చెందినవిగా భావించబడుతున్నాయి. ఎర్రరాయి, గ్రానైట్, బసాల్ట్ రాళ్లతో చెక్కబడిన ఈ శిల్పాలను ఆలయ సమీపంలోని మ్యూజియంలో భక్తులు మరియు సందర్శకుల కోసం ప్రదర్శిస్తున్నారు. కాళేశ్వరం ఆధ్యాత్మికత, పురాణ ప్రాశస్తం, చరిత్ర, శిల్పకళ మరియు



ప్రకృతి సౌందర్యాల సమ్మేళనం. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి క్షేత్రం, గోదావరి తీరం మీద శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను మరియు సాంస్కృతిక వారసత్వాన్ని నేటికీ కాపాడుతూ భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఎన్నో ఏండ్ల నాటి శిలా సంపదను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1.20 కోట్లతో మ్యూజియంను ఏర్పాటు చేసింది. మ్యూజియంను సందర్శించేందుకు భక్తులు తరలివస్తున్నారు. ఈ మ్యూజియం ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. మ్యూజియంలో ఏర్పాటు చేసిన శిలా సంపద భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు మ్యూజియాన్ని సందర్శిస్తూ అక్కడి సంవత్సరాల నాటి శిలా సంపదను వీక్షిస్తున్నారు. ముఖ్యంగా పురాతన విగ్రహాలు, ధార్మిక అంశాలకు సంబంధించిన వివరణలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం మ్యూజియం వద్ద తగిన ఏర్పాట్లు చేయబడినట్లు పురావస్తు శాఖ సహాయ సంచాలకులు మాధవి తెలిపారు. మ్యూజియం సందర్శన ద్వారా భక్తులు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు చారిత్రక అవగాహన పొందుతున్నారని ఆమె తెలిపారు.

---

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : WARANGAL**

**A.R.B.NO: 490 / 2025**

**SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.**, Represented by its Foremen, Hanamkonda Branch, **...Disputant**

AND

**Penthala Renuka & Others** **...Opponents**

**OP.No: 01**. Penthala Renuka, W/o: Venkanna, Age: 34 Years, Occ; House wife, R/o: H.No. 24-6-32, Showri Nagar, Fatima Nagar, Kazipet, Hanamkonda.

**OP.No: 03**. Remidi Shyam Sunder, S/o: Sammi Reddy, Age: 45 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2116599, O/o. MPPS Narayanagiri R/o: H.No. 1-1-1069, Siddartha Nagar, Kazipet, Hanamkonda.

**OP.No: 04**. Penthala Venkanna, S/o: Buchi Reddy, Age: 34 Years, Occu: Private Employee, R/o: H.No. 24-6-32, Showri Nagar, Fatima Nagar, Kazipet, Hanamkonda.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **12-06-2026** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits, Warangal.**

---

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : WARANGAL**

**A.R.B.NO: 426 / 2025**

**SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.**, Represented by its Foremen, Hanamkonda Branch, **...Disputant**

AND

**Galipelli Kumaraswamy & Others** **...Opponents**

**OP.No: 03**. Gajjela Ramulu, S/o: Lingaiah, Age: 48 Years, Occu: School Assistant, Employee code; 1518517, O/o. ZPHS Kummarikunta, Mdl; Julapally, Dist. Peddapalli, R/o: H.No. 3-89, Bommakal, Karimnagar.

**OP.No: 04**. Jakkam Gopal, S/o: Veeraiah, Age: 48 Years, Occu: School Assistant, Employee code; 1546795, O/o. ZPHS Dongathurthy, Mdl; Dharmaram, Dist. Peddapalli, R/o: H.No. 3-6-345, Subhash Nagar, Karimnagar.

**OP.No: 05**. Godisela Vinoda, D/o: Mallaiah, Age: 58 Years, Occu: School Assistant, Employee code; 1506949, O/o. ZPHS Sundaragiri, Husnabad, R/o: H.No. 10-5-299/2, Kisan Nagar, Karimnagar.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **12-06-2026** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits, Warangal.**

---

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : WARANGAL**

**A.R.B.NO: 427 / 2025**

**SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.**, Represented by its Foremen, Hanamkonda Branch, **...Disputant**

AND

**Malothu Vyshnavi & Others** **...Opponents**

**OP.No: 01**. Malothu Vyshnavi, W/o: Puli Singh, Age: 32 Years, Occu: Business, R/o: H.No. 4-7, Suryanayak thanda, Gangirenigudem, Koppula, Warangal.

**OP.No: 02.** Malothu Puli Singh, S/o.Vasuram, Age: 40 Years, Occu: Senior Pharmacist, Employee No; 15213MAS736, O/o. South Central Railway, Chennai R/o: H.No. 2-2, Suryanayak thanda, Gangirenigudem, Koppula, Warangal.

**OP.No: 03.** Angoth Ravinder, S/o: Vasram Nayak, Age: 43 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1527907, O/o. ZPHS Kataram, Dist. Jayashankar BHPL, R/o: H.No. 4-7, Gatlakunta, Post; Dhanwada, Mdl; Kataram, Dist. Jayashankar BHPL.

**OP.No: 04.** Banothu Suresh, S/o: Badru, Age: 36 Years, Occu: Police Constable, Employee code; 2148884, O/o. Police Station, Nekkonda, Dist. Warangal, R/o: H.No. 101, Uttharathanda, Vemnoor, Mahabubabad.

**OP.No: 05.** Gugulothu Mohan, S/o: Sakru, Age: 36 Years, Occu: Police Constable, Employee code; 1549777, O/o. Police Station, Kamalapur, R/o: H.No. 6-65, Dasthanda, Bheemadevarapalli, Dist. Warangal.

**OP.No: 06.** Banoth Ravi Kumar, S/o: Bhavu Singh, Age: 39 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2156248, O/o. GPS Kondaparthi, Mdl; Gudur, Dist. Warangal, R/o: H.No. 3-84, Matwada, Mdl; Gudur, Dist. Warangal.

**OP.No: 07.** Jarupula Ravinder, S/o: Kamal Nayak, Age: 36 Years, Occu: School Assistant, Employee code; 0851317, O/o. ZPHS Gambhiraopet, Dist. Rajanna Sircilla, R/o: H.No. 3-61, Dobbalapad, Mahamutharam, Dist. Jayashankar BHPL.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **12-06-2026** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits, Warangal.**

---

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : WARANGAL**

**A.R.B.NO: 487 / 2025**

**SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.**, Represented by its Foremen, Hanamkonda Branch, **...Disputant**

AND

**Myaka Sudhakar & Others** **...Opponents**

**OP.No: 01**. Myaka Sudhakar, S/o: Linga Reddy, Age: 38 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2151482, O/o. Govt. Primary School, Keerthisagar, Warangal, R/o: H.No. 1-56/1, Seethampet, Hasanparthy, Hanamkonda.

**OP.No: 02**. Nakka Rama Rao, S/o: Sunder Rao, Age: 49 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2151479, O/o. Govt. Primary School, Grain market, Warangal, R/o: H.No. 2-81, Adasaralapadu, Vemsoor, Khammam.

**OP.No: 03**. Racharla Mahender, S/o: Sathaiah, Age: 41 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2151423, O/o. Govt. Primary School, SR Nagar, Warangal, R/o: H.No. 6-90, Jookal, Mdl; Chityal, Dist. Warangal.

**OP.No: 04**. Orati Raghupathi Reddy, S/o: Raji Reddy, Age: 45 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2150744, O/o. Govt. DNT UPS, Balaji nagar, Warangal, R/o: H.No. 1-61, Gangadevipally, Mdl; Geesukonda, Dist. Warangal.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **12-06-2026** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits, Warangal.**

---

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : WARANGAL**

**A.R.B.NO: 488 / 2025**

**SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.**, Represented by its Foremen, Hanamkonda Branch, **...Disputant**

AND

**Allem Nagabhushanam & Others** **...Opponents**

**OP.No: 01**. Allem Nagabhushanam, S/o: Sammaiah, Age: 47 Years, Occu: School Assistant, Employee code; 2136007, O/o. ZPHS Thimmapet, Mangapet, R/o: H.No. 6-76, Kannaigudem, Mulugu.

**OP.No: 02**. Racharla Srinivas, S/o: Anantham, Age: 53 Years, Occu: School Assistant, Employee code; 2135960, O/o. ZPHS Tharlapally, Kazipet, R/o: H.No. 32-3-240, Durga Nagar, Road No.3, Palivelpula Road, Bheemaram, Hanamkonda.

**OP.No: 03**. Mamidala Purender, S/o: Pullaiah, Age: 58 Years, Occu: School Assistant, Employee code; 2122675, O/o. ZPHS Ladella, Mdl; Damera, Dist. Hanamkonda, R/o: H.No. 2-8-704/1, Excise colony, Subedari, Hanamkonda.

**OP.No: 04**. Polu Raja Kumaraswamy, S/o: Mallaiah, Age: 54 Years, Occu: Record Assistant, Employee code; 2101318, O/o. ZPHS Tharlapally, Hanamkonda, R/o: H.No. 2-6-111, MIG ½, Housing Board colony, Hanamkonda.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **12-06-2026** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits, Warangal.**

---

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT : WARANGAL**

**A.R.B.NO: 489 / 2025**

**SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.**, Represented by its Foremen, Hanamkonda Branch, **...Disputant**

AND

**Allem Nagabhushanam & Others** **...Opponents**

**OP.No: 01**. Allem Nagabhushanam, S/o: Sammaiah, Age: 47 Years, Occu: School Assistant, Employee code; 2136007, O/o. ZPHS Thimmapet, Mangapet, R/o: H.No. 6-76, Kannaigudem, Mulugu.

**OP.No: 02**. Mohammad Ahmed Pasha, S/o: Afzal, Age: 34 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 2155451, O/o. MPPS Abbaigudem, R/o: H.No. 1-64, Bachannapet, Dist. Jangaon.

**OP.No: 03**. Nali Rambabu, S/o: Sammaiah, Age: 45 Years, Occu: School Assistant, Employee code; 2120813, O/o. ZPHS Thimmapet, Mangapet, R/o: H.No. 1-69, Vill; Narsapur, Mdl; Tadvai, Dist. Mulugu.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same.The above dispute is posted on: **12-06-2026** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits, Warangal.**

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం** : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఎ. రాజ్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాల రికార్డులు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని వ్యవసాయ అధికారి డీలర్లకు సూచించారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు.

## రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు




**ప్రజాపక్షం/ముత్తారం** : ముత్తారం మండల రైతులకు ప్రస్తుతం 830 బస్తాల జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీ ధరపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు.విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ పత్రాలతో ముత్తారంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మైదంబండలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి వెళ్లి వీటిని పొందవచ్చు. మార్కెట్‌లో 30 కేజీల బస్తా అసలు ధర రూ. 2,452 ఉండగా,సబ్సిడీ పోను రైతులకు సగం ధరకే ఇది లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

## విధుల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రజాప్రతినిధులు, విఐపిల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పిఎస్ఒలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని కరీంనగర్ ఎఆర్ ఎసిపి ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలోఎఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి ప్రతాప్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఆయుధాల నిర్వహణ, రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. విఐపిల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, మానసిక దృఢత్వం, సమయస్ఫూర్తితో పనిచేయాలని, ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్‌పెక్టర్ (అడ్మిన్) రజినీకాంత్, ఆర్ఎస్ఐలు నీలవేణి రాజు, కార్తీక్ ,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివసిస్తూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా నివసిస్తున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు, నివాస చిరునామాలు, ఉపాధి వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.

## అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన కమిటీ సభ్యులు




**ప్రజాపక్షం/ సిద్దిపేట** : జిఒ 252 నిబంధనల కారణంగా ప్రధానపత్రికల్లో పనిచేస్తున్న మండలస్థాయి రిపోర్టర్లు,నియోజకవర్గంకేంద్రం రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అయ్యే పరిస్థితి లేకపోవటం ఆయా పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టు లు తీవ్రమైన ఆందోళనకు గురవటంతో వారికి న్యాయం చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగే కమటీ సమావేశాన్ని సభ్యులు బహిష్కరించారు. దీంతో శనివారం రెండో విడుత జరగాల్సిన అక్రిడిటేషన్ కమిటీ సమావేశం వాయిదా పడింది. టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు రంగచార్య, జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్, కూతురు రాజిరెడ్డి, ఐత శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, వంశీదర్, వీడియో జర్నలిస్టు ప్రతినిధులు ముంజ గిరి, సతీష్‌లు సమావేశాన్ని బహిష్కరించారు. ఈమేరకు డిపిఆర్ఒకు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డుల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన జిఒ 252 నిబంధనల పొందుపర్చిన కొన్ని నిబంధనలతో చాల సంవత్సరాలుగా ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న మండలాల విలేకరులు, నియోజక వర్గ కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అయ్యే పరిస్థితి లేకుండ పోయిందన్నారు. ప్రతి మండలానికి పత్రికకు సంబంధించిన సర్కులేషన్ సర్టిపికెట్లు సబ్మిట్ చేయాలని నిబంధన వల్ల ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న మండలాల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేదన్నారు. దీంతో ప్రధాన పత్రికలకు. ఉర్దు, పత్రికలకు కార్డులు మంజూరు కావటం లేదన్నారు. దీంతో జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన సీనియర్ జర్నలిస్టుల ఆవేదనను రాష్ట్ర సమాచార కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి జిఒ 252 సవరించి అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ డిపిఆర్ఒ రవికుమార్, కలెక్టర్ హైమావతికి వినతి పత్రం అందచేశారు. నిబంధనలు సవరించి స్థానిక కెబుల్ టీవీల్లో పనిచేస్తున్న క్రియాశీల జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులను డిమాండ్ చేశారు.

# ఎస్‌సి, ఎస్‌టి బాధితులకు సకాలంలో న్యాయం

కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి** :ఎస్‌సి, ఎస్‌టి బాధితులకు చట్ట ప్రకారం సకాలంలో న్యాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.శనివారం నిర్వహించిన ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను సమగ్రంగా సమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసే పరిహారాన్ని మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత గడువులోగా విడుదల చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పరిహారానికి సంబంధించిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ప్రతి సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్ఐలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కార్పొరేట్ కళాశాలల వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావకాశాలను పొందాలని కలెక్టర్ తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసుల్లో నిబంధనల ప్రకారం అవసరమైన సాక్ష్యాధారాలను కోర్టులకు సమర్పించి బాధితులకు చట్టబద్ధమైన న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌సికమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ,పెద్దపల్లి డిసిపిభూక్యరామ్ రెడ్డి,ఎసిపిలు,పెద్దపల్లి ,మంథని ఆర్డీవోలు,డిఎస్‌సిడిఒ రవీందర్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి,ఆర్ అండ్ బి ఇఇ, ఎడి మైన్స్,జిల్లా ఉపాధి అధికారి,రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి రాజగోపాల్, డివిఎంసిసభ్యులు కవ్వంపల్లి సతీష్,దావు రమేష్,జాది ప్రభాకర్, పార్సా విజయ్ కుమార్, ఎరుగురాల భాగ్యల,తదితరులు పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఒసికార్యాలయంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, ఆరోగ్యంతో పాటు ఆలోచనా శక్తి కూడా దెబ్బతింటుందని అన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వాటి నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, రెవెన్యూ, అటవీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిపి రామ్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్,ఎసిపిలు కృష్ణ,రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు కుమారస్వామి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలించాలని రైతుల ధర్నా



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:**ధాన్యం తూకం వేసి ఇరవై రోజులు గడుస్తున్న ధాన్యం తరిలింపులో జాప్యాన్ని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. మం డు టెండను లెక్కచేయకుండా గంటపాటు ధర్నా నిర్వహించడంతో భారీ సంఖ్యలో వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ప్రయాణీకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల పరిధిలోని మునిగడప ఐకెపి సెంటర్‌లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించకపోవడంతో రైతులు ఆగ్రహానికి గురై జగదేవ్‌పూర్ మునిగడప రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. వానకాలం సీజన్ ప్రారంభం కానుండటంతో కల్లాలోనే ధాన్యం కుప్పలు భారీగా నిలిచిపోవడంతో వానలకు ఎండిన ధాన్యం తడిసిపోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా ధాన్యం తరిలింపుకు లారీల కొరత ఏర్పడటంతో మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వలు పెరిగిపోయాయి. ఇప్పటికీ పది శాతం మాత్రమే ధాన్యం తరలించినట్లు రైతులు ఆరోపించారు. ధాన్యం తరలింపుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని రైతులు అధికారులపై తీరుపై మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే ధాన్యం తరలింపులో జాప్యం చోటు చేసుకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాను కొనసాగించగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ధర్నా వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడి ధాన్యంను యుద్ధ ప్రాతిపదికన తరలిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## ఘనంగా మహిళా వారోత్సవాలు: కలెక్టర్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల** : ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం – బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లేట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు. మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లో పోష్ నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు. ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

## యువత అవకాశాలను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్‌పి మహేష్ బి గితె



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల** : జిల్లాలోని యువత అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం సమృద్ధితో ముందుకు సాగాలని, తమలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి ఉద్యోగాలు పొందే స్థాయి నుండి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా ఉద్యోగ సాధన అనే అంశంతో జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్‌పి మహేష్ బి గితె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత కేవలం విద్యార్హతలతోనే కాకుండా నైపుణ్యాలతో కూడిన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, శిక్షణ సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే యువత భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాలో నిర్వహించడం జరిగిందని, యువతకు ఉపాధి కల్పించడం కోసం మన జిల్లాలో కూడా జాబ్ మేళా నిర్వహించడానికి యంత్రాంగం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వం యువత కోసం అనేక ఉపాధి, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందని, వాటి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను యువత ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లాలో యువత అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఇటి ఐ, ఎటిసి, ఐటిఐ, టైడ్స్, టాస్క్ వంటి సంస్థలు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ పరిజ్ఞానం వంటి అంశాలలో శిక్షణ పొందడం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఎస్‌పి మహేష్ బి గితె మాట్లాడుతూ యువత జీవితంలో క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పకుండా సాధించవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ప్రస్తుత కాలంలో యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జాబ్ మేళాలో 25 వివిధ ప్రైవేట్ కంపెనీలు, శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్వ్యూ లలో పలు కంపెనీల్లో ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్‌పి మహేష్ బి గితె నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఎల్ డి ఎం మల్లికార్జున రావు, యువజన, క్రీడా శాఖ అధికారి రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మైనారిటీ శాఖ అధికారి భారతి, ఎస్‌సికార్పొరేషన్ ఇడి స్వప్న, తహసీల్దార్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన ఎండలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/మెట్‌పల్లి** : కోరుట్ల నియోజకవర్గంలో ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచించారు. ప్రస్తుతం వడగాలులు ఎక్కువగా వీచుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని తెలిపారు.ముఖ్యంగా రైతులు ,వృద్ధులు,చిన్నపిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న సమయంలో ఎండలో తిరగకుండా ఉండాలని, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే తలనొప్పి,అలసట,వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## గంగాధర డిగ్రీ కళాశాలకు 29 పోస్టులు మంజూరు: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తెలంగాణ ప్రభుత్వం భారీగా ఉద్యోగ పోస్టులను మంజూరు చేసిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మొత్తం 29 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెగ్యులర్ టీచింగ్ పోస్టులు 20,నాన్–టీచింగ్ పోస్టులు 6, అవుట్ సోర్సింగ్ పోస్టులు 3 పోస్టులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పోస్టుల భర్తీతో గంగాధర పరిసర ప్రాంతాల గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ పోస్టులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంచినీళ్ల బండలో మహిళా హత్య




**ప్రజాపక్షం/ సిద్దిపేట** : సిద్దిపేట జిల్లా మంచినీళ్ల బండ గ్రామంలో కలకలం సృష్టించిన బొయిని రాజ్యలక్ష్మి హత్యా ఉదంతాన్ని సిద్దిపేట పోలీసులు 24 గంటల్లో ఛేదించినట్లు పోలీస్ కమిషనర్ సాధన రశ్మీపేరుమాళ్ వెల్లడించారు. దోపిడీ దొంగల హత్య కాదని.. కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న భార్యనే చేసిన హత్యగా పోలీసులు తేల్చివేసి నిందితురాలు బోయిని రాధను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి రశ్మీపేరుమాళ్ హత్య కేసుఉదంతాన్ని మీడియాకు వివరించారు. మంచినీళ్లబండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య (52) వ్యవసాయంతో పాటు హామాలీ పనిచేస్తుంటారు. ఇతనికి ఇద్దరు భార్యలు పెద్ద భార్య రాజ్యలక్ష్మి , చిన్నభార్య రాధ ముగ్గురు కలసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. ఈనెల 21న కనకయ్య హమాలీ పని నిమిత్తం కట్కూర్ గ్రామానికి తీసుకెళ్లారు. రాత్రి 9గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి పెద్ద భార్య రాజ్యలక్ష్మి పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చి మెడలో ఉన్న 3.5 తులాల పుస్తెల తాడును ఎత్తుకెళ్లి నకనకయ్యకు సమాచారం అందించారు. బాధితురాలు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అక్కన్నపేట పోలీసలు రంగంలో దిగి లోతుగా పరిశీలించారు. దొంగతనం జరిగినట్లు సృష్టించిన సీన్ అనుమానం తలెత్తటంతో తమదైనశైలిలో విచారించగా అసలు నిజం బయటపడినట్లు తెలిపారు.కుటుంబ గొడవల నేపథ్యంతో కనకయ్య పెద్ద భార్య పెత్తనం ఎక్కువై ప్రతీ చిన్న విషయానికి చిన్న భార్య రాధపై అనుమానం వ్యక్తం చేసి తిడుతుండేదన్నారు. ఈనెల 21న రాత్రి పెద్ద భార్య రాజ్యలక్ష్మి , చిన్న భార్య రాధల మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. రాజ్యలక్ష్మి నిద్రిస్తున్న క్రమంలోనే చిన్న భార్య రాధనే పెద్ద భార్య రాజ్యలక్ష్మి ని తీవ్రంగా గాయపర్చి హత్య చేసినట్లు తెలిపారు. తాను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవటానికి జిల్లాలో దొంగలు పడుతున్నవిషయాన్ని ఆసరగా తీసుకొని తానే మెడలో ఉన్న బంగారాన్ని తీసివేసి వేరేచోట భద్రపరిచినట్లు తెలిపారు. తీవ్రగాయాలకు గురైన రాజ్యలక్ష్మి కదలికలు లేకపోవటంతో మృతిచెందిందని అనుకొని ఇంటికి వెళ్లి పెద్దగా కేకలు వేసి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి హత్యచేసినట్లుగా తప్పుడు ప్రచారం చేసిందన్నారు. పోలీసులు నిందితురాలు బోయిని రాధను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. తప్పుడు ఫిర్యాదు చేసి కేసును తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సిపి రశ్మీ పేరుమాళ్ హెచ్చరించారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే ఈకేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితురాలిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇటివలే జరిగిన చైన్ స్నాచింగ్ కేసులన్నిటిని పోలీసులు విజయవంతంగా ఛేదించినట్లు తెలిపారు. సమాజంలో నేరాలను అడ్డుకోవటానికి సొంతరక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపి సూచించారు.

## యువత ఉపాధి రంగంలో ముందుకు రావాలి: అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్** :యువత క్రీడల్లో చురుగుగా పాల్గొని, ఉపాధి రంగాల్లో ముందుకు వెళ్లాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్ పేర్కొన్నారు.జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన “99 రోజుల యాక్షన్ ప్లాన్ – ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” ముగింపు కార్యక్రమాన్ని స్వామి వివేకానంద ఇండోర్ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు యువతకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని తెలిపారు.క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని తెలిపారు.యువత తమ ప్రతిభను సానుకూల దిశగా మలుచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్లు అరవ లక్ష్మి , దయాల చంద్రకళ శంకర్, బొల్లరపు స్వప్న గిరిధర్,బదుగు పద్మ రాజేందర్, యువజన, క్రీడల శాఖ అధికారి డాక్టర్ రవికుమార్,తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం



**ప్రజాపక్షం/ధర్మపురి** : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని జగిత్యాల జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలంలోని జైనా, దొంతాపూర్, ఆరపెల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్రాల్లో హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం చేయకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు.అలాగే ట్రక్ షీట్ నమోదు,ట్యాబ్‌లో ఎంట్రీలు వంటి డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించే చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు సమయంలో తేమ శాతం,నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని,రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ధర్మపురి తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది ఉన్నారు.

## మే 28 నాటికి భూముల మార్కెట్ విలువల సవరణ : కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణను వేగవంతం చేయడంపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ డిమాండ్‌ను బట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఈ సవరణలు చేపట్టాలని పేర్కొన్నారు.అంతకుముందు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డిఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలోని వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి,ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శా)యంగా విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ,రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలంలోని పత్తేపురం గ్రామంలో ఉపాధి హామీ పనులుచేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. తాగటానికి మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయలేదని చట్టంలో పొందుపర్చిన మెడికల్ కిట్లు, గుడారాలు, పనిముట్లు ఇవ్వకుండా అధికారులు నామ మాత్రంగా కాలం గడుపుతున్నారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని సాధించిన ప్రగతి తక్కువేమి కాదని, ఇలాంటి సమయంలో ఈ పథకం లేకపోతే లక్షలాది మంది ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రస్తుత వేసవిలో ఎండలు తీవ్ర స్థాయిలో నమోదు అవుతున్నాయని, ఉపాధి కూలీలకు పని ప్రాంతాలలో ఎండ వేడిమి ఉన్నప్పుడు సేద తీరడానికి గుడారాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, పరికే భరత్, దొమకొండ మనోజ్, పార్థనబోయిన వెంకటమ్మ, సావిత్రమ్మ, సుష్మ, చిత్రం సోమిరెడ్డి, నర్సిరెడ్డి, నాగమణి, రవి, రంగారెడ్డి, జగన్, జయమ్మ పాల్గొన్నారు.

## ఎల్లయ్య మరణం బాధాకరం

అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన అమరజీవి కామ్రేడ్ మాదగోని నర్సింహ్మ తండ్రి మాదగోని ఎల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారు. శనివారం బంగారిగడ్డ గ్రామంలో సిపిఐ జిల్లా కార్యదర్శి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాదగోని ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడు ఎల్ల య్య కుటుంబ సభ్యులు అయ్యిన చండూరు మాజీ జడ్పిటిసి మాదగోని విజయలక్ష్మి , బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మాదగోని వెంకటేశంను పరామర్శించారు. మృతుడు మాదగోని ఎల్లయ్య గ్రామంలో గీత పనివారుల హక్కుల కోసం పనిచేశారని గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన ఎల్లయ్య అంతిమ యాత్రలో ఎమ్మెల్సీ సత్యం పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య , బొడ్డు వెంకటేశ్వర్లు , సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు, వెంకటేశం, దోటి వెంకన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రజానాట్యమండలి సబ్ కమిటీ సమావేశం బుసిపాక నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరిచేందుకు తమ కళారూపాలకు పదును పెట్టాలని సూచించారు. రాష్ట్ర మహాసభలకు ప్రతినిధులుగా హాజరయ్యే కళాకారులు తమ విధిగా పాల్గొనాలని కోరారు. తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు వృత్తి కళాకారులు సంసిద్ధమై తమ కళారూపాలను ప్రదర్శించేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు కలకొండ సంజీవ, పోతు ప్రవీణ్, ఇంజా హేమలత, శంకర్, మనోహర, పోచయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## ఎంఆర్‌పి ధరలకే విత్తనాలు

**ప్రజాపక్షం/చండూరు :** విత్తనాల దుకాణాదారులు నాణ్యమైన విత్తనాలను ,ఎరువులను పురుగుమందులను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకే అమ్మాలని మండల వ్యవసాయ అధికారి మల్లేశం ఎరువుల దుకాణాదారులకు సూచించారు. శనివారం ఆయన చండూరులోని పలు ఎరువుల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఎరువుల దుకాణాదారుడు విత్తనాలకు , ఎరువులకు , పురుగుల మందులకు సంబంధించినటువంటి అన్ని రకాల దస్త్రాలను కలిగి ఉండాలని లేని ఎడల కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# అలంకారప్రాయంగా చలివేంద్రాలు

పేరుకు చలివేంద్రమే చల్లని నీరు ఎక్కడ?

నల్లగొండ నగరంలో మున్సిపల్ నిర్లక్ష్యంపై ప్రజల విమర్శలు



**ప్రజాపక్షం/నల్లగొండ:** ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న వేళ దాహార్తితో అలమటిస్తున్న ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిన చలివేంద్రాలు నల్లగొండ నగరంలో నిర్వీర్యంగా మారాయి.ప్రతి వేసవిలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించే కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.అయితే ఈ ఏడాది మాత్రం అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు కేవలం పేరుకే నిలిచిపోయాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నగర కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో జిల్లా కలెక్టర్ బంగ్లా,కోర్టు ఎదురుగా మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహం సాక్షిగాఏర్పాటు చేసిన చలివేంద్రానికి పాకలు వేసి, షెడ్ నిర్మించినప్పటికీ అందులో నీటి కుండలు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. నీటి సరఫరా లేకపోవడంతో దాహంతో వచ్చే ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా చలివేంద్రం వెలవెలబోతుంది. ఎండల్లో ప్రజల దాహం తీర్చాల్సిన కేంద్రం ఇప్పుడు కేవలం ప్రదర్శనకే పరిమితమైందని స్థానికులు విమర్శిస్తున్నారు.వేసవి తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో నగరానికి వచ్చే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, కార్మికులు,పాదచారులు చల్లని నీటి కోసం ఎదురుచూస్తున్నారు.అయితే మున్సిపల్ అధికారులు మాత్రం కేవలం ఏర్పాట్లకే పరిమితమై,నిర్వహణను పూర్తిగా విస్మరించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పం దించి చలివేంద్రాల్లో నీటి కుండలు ఏర్పాటు చేసి నిరంతరంగా తాగునీరు అందించేలా చర్య లు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బ్యాంకుల వద్ద దృష్టి మరల్చి చోరీలు... అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్





**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బ్యాంకుల వద్ద ప్రజల దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాను జిల్లా పోలీసులు అరెస్టు చేశారని డిఎస్‌పి కె.శివరాం రెడ్డి తెలిపారు.శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా ఎస్‌పి ఆదేశాలతో నిరంతర నిఘా,గస్తీ ఏర్పాటు చేశామని, వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని డిఎస్‌పి తెలిపారు.ఈ నెల 19న వన్ టౌన్ పరిధిలోని క్లాక్ టవర్ సమీపంలో గల యూనియన్ బ్యాంక్ వద్ద తిప్పర్తికి చెందిన రైతు గాదె లింగయ్య వరి ధాన్యం అమ్మిన రూ.1.50లక్ష నగదు డ్రా చేసుకొని బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టుకున్నాడు.అదే సమయంలో కొందరు వ్యక్తులు మరో బైక్‌ను అడ్డం పెట్టి అతని దృష్టి మరల్చి నగదు ఎత్తుకెళ్లారు.బాధితుడి ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి మూడు బృందాలుగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజ్, ఫోటోలు,వాహనాల వివరాల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈనెల 21న నకిరేకల్‌లో ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద మరో రైతు నుంచి రూ.1.40లక్షదొంగిలించి పారిపోతున్న సమయంలో, అదే రోజు సాయంత్రం 4 గంటలకు సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు,సైదాబాబు వాహన తనిఖీల్లో ఇద్దరు నిందితులను పట్టుకున్నారు.నిందితులు ఏ2 కేశవ తేజ దొక్కల, ఏ3 మైనర్ బాలుడు కాగా,ఏ1 రాహుల్ పరారీలో ఉన్నాడు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించేందుకు బ్యాంకుల వద్ద అమాయకుల దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్నామని వారు ఒప్పుకున్నారు. మక్తల్, మరికల్, నల్లగొండ, ఖమ్మం త్రీ టౌన్, నకిరేకల్ పరిధిలో దొంగతనాలు చేసినట్లు తెలిపారు.వారి నుంచి నల్లగొండ, నకిరేకల్ చోరీలకు సంబంధించిన రూ.2.20లక్షనగదు,హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్,సెల్‌ఫోన్,బ్యాంక్ పాస్‌బుక్‌లు,దృష్టి మరల్చేందుకు వాడే సామాగ్రిని స్వాధీనం చేసుకొని జైలుకు తరలించినట్లు డిఎస్‌పి పేర్కొన్నారు.

## భర్త అనుమానాస్పద హత్య

భార్య, ప్రియుడు, భార్య సోదరి అరెస్టు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఈనెల 19వ తేదిన చందంపేట మండలం బిల్డింగ్ తండాకు చెందిన రమావత్ నర్సింహా(51) తెల్దేవరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన తన మోటార్ సైకిల్‌పై నుండి కింద పడి మృతి చెందగా ఈ ఘటనపై సమాచారం అందుకున్న చందంపేట ఎస్ఐ లోకేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుడి కుమారుడు రమావత్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ప్రారంభంలో రోడ్డు ప్రమాదంగా కనిపించినప్పటికి పలు కోణాల్లో విచారణ చేయగా మృతుడి రెండవ భార్య రమావత్ జ్యోతిపై అనుమానాలు వ్యక్తం కావడంతో ఈనెల 22న డిండి సిఐ బీసన్న ఆధ్వర్యంలో రెండవ భార్య జ్యోతిని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమావత్ జ్యోతి తన అక్క రమావత్ లక్ష్మి మరియు జ్యోతి ప్రియుడు నేనావత్ రాజుతో కలిసి ముందస్తు పథకం ప్రకారం హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. నిందితులు ముగ్గురు కలిసి రమావత్ నర్సింహాను 19వ తేదిన ఎస్ఎల్‌బిసి క్యాంపు నుండి తేల్దేవరపల్లి గ్రామానికి వెళ్ళే రహదారి సమీపంలో కోరుట్ల శివారుకు తీసుకు వెళ్ళి మృతుడు నర్సింహాకు మద్యం తాగించి అనంతరం నోరు, ముక్కు ముసి హత్య చేసినట్లు తెలిపారు. అనంతరం ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రికరించారు. గతంలో మృతుడు మోటార్ వాహనాల బ్యాటరీల దొంగతనాలకు పాల్పడేవాడని అతనిపై దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు ఉన్న విషయాన్ని ఉపయోగించుకొని నిందితులు మృతుడి వద్ద ట్రాక్టర్ బ్యాటరీలను, పానర్‌లను ఉంచి దొంగతనానికి వెళ్ళి వస్తూ ప్రమాదానికి గురైనట్లు నమ్మించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో డిండి సిఐ బీసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పిసిలు లచ్చు, నర్సింహా, హెచ్‌జీలు యాదయ్య, రాందాస్‌లు కేసును చేదించడంతో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ వారిని అభినందించారు.

## విఓఎ మాధవి అక్రమాలపై చర్యలు



సంఘబంధం సభ్యుల డిమాండ్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వీఓఏగా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపై చర్యలు తీసుకొని వెంటనే విధుల నుంచి తొలగించాలని పీకే మల్లెపల్లి గ్రామ మహిళా సంఘబంధం సభ్యులు డిమాండ్ చేశారు.చింతపల్లి మండలం పీకే మల్లెపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు శనివారం డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘబంధం అధ్యక్షురాలు బాడిగ అలివేలు,ఉపాధ్యక్షురాలు పోలె జంగమ్మ మాట్లాడుతూ, గ్రామంలో వీఓఏగా పనిచేసిన గనిపల్లి మాధవి అక్రమాలపైగ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 18న విచారణ జరిపి ఆరోపణలు నిరూపితమయ్యాయని తెలిపారు.దీంతో గ్రామ మహిళా సంఘ సభ్యులు,లీడర్లు ఆమెను విధుల నుంచి తొలగించాలని, అక్రమ వసూళ్లను రికవరీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు, లీడర్ల నుంచి అక్రమంగా వసూలు చేసిన డబ్బులను రికవరీ చేసి, ఆమె స్థానంలో మరో వీఓఏను నియమించాలని డిమాండ్ చేశారు.గ్రామస్తుడు కోట్ల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ నెల 18న గ్రామసభ నిర్వహించి మాధవిని తొలగించాలని తీర్మానించినా,పైఅధికారులు ఆమెకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వినతిపత్రం స్వీకరించిన డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి స్పందిస్తూ, గ్రామ కమిటీల తీర్మానం మేరకు ఆమెను విధుల నుంచి తొలగిస్తామని, అక్రమాలు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి డబ్బులు రికవరీ చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు కొప్పోలు అమర్నాథ్ గౌడ్,దార్ల రాజు, శ్యాంసుందర్ పూల నరేష్,వెంకటయ్య,గనిపల్లి వెంకటేష్,దార్ల శేఖర్,ముచ్చర్ల నరేష్,దార్ల ప్రభాకర్,జెల్లా అరవింద్,పబ్బు శ్రీకాంత్, సంఘబంధం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సత్వరమే న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా టిజెఏసి కోఆర్డినేటర్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని రవి కన్వెన్షన్ హాల్లో కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పారని ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలకు పైగా అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేసే విధంగా కేశవరావు ఆధ్వర్యంలో కమిటి ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు డేవిడ్ కుమార్, గండూరి రమేష్, ఆర్ వెంకటేశ్వరరావు, అనంతుల మధు, నాగిరెడ్డి, మేకల నాగేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, కెఎల్ఎన్ రావు, దుద్యాల రవీంద్రరావు, ఎండి నజీర్, బొమ్మిడి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



## హంతకులను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలు : ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** మండలంలోని యల్కారం గ్రామానికి చెందిన చింతలపాటి మధును హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. మధు మృతదేహం లభించిన స్థలాన్ని ఆయన సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్, రూరల్ సిఐ రాజశేఖర్‌లతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హంతకులను త్వరగా పట్టుకునేందుకు కేసును అన్ని కోణాల్లో పటిష్టంగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కోర్టులో వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని మధు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యల్కారం గ్రామశివారులో కల్వర్టు కింద గోనె బస్తాలో శవం ఉందన్న సమాచారం తమకు అర్ధరాత్రి సమాచారం అందిందని చెప్పారు. బస్తాలో దొరికిన మృతదేహం మధుది అని నిర్ధారించి కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియపర్చడం జరిగిందన్నారు. మధు సూర్యాపేట పట్టణంలోని తన నివాసం నుండి ఉదయం 11 గంటలకు బయటకు వెళ్ళాడని ఆచూకి తెలియడం లేదని తన భార్య ఫిర్యాదు చేయగా రాత్రి మిస్సింగ్ కేసు నమోదు చేసి డిఎస్‌పి ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ హత్యతో ప్రమేయం ఉన్న వారిని పట్టుకొని పిడి యాక్ట్ పెట్టి బెయిల్ దొరకకుండా జైల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యే

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** బిఆర్ఎస్ నాయకులు చింతలపాటి మధు హత్య ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఈ హత్యలో పోలీసులకు కూడా భాగస్వామ్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. హత్యారాజకీయాలను ప్రోత్సహించడం సరికాదని హితవు పలికారు. శనివారం మధు మృతదేహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు, పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పదేండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉండేదని చెప్పారు. గత కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆ పార్టీ నాయకుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలతో వందలాది మందిని హత్యలు చేశారని ఆరోపించారు. మధు లేకున్నా ఆయన కుటుంబ పోషణ, అతని ఇద్దరి ఆడపిల్లల చదువు బాధ్యత బిఆర్ఎస్ తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## ఆలేరులో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నిబంధనలు పాటించని బేకరీలపై కేసులు నమోదు



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నల్గొండ జిల్లా , యాదాద్రి భువనగిరి జిల్లా (ఇన్‌చార్జి) శ్రీ ఎన్. శివ శంకర్ రెడ్డి ఘటన జరిగిన బేకరీని బాధితుడి సమక్షంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమయ్యిందని అనుమానిస్తున్న చెకోడీలను పరిశీలించగా, గడువు తేదీ లోపల ఉన్నప్పటికీ వాటి నుండి రాన్సిడ్ (దుర్వాసన) వస్తున్నట్లు గుర్తించారు. అనంతరం అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ప్రయోగశాలకు పంపించినట్లు తెలిపారు. ల్యాబ్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోని మొత్తం 5 బేకరీలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాటిలో శ్రీధర్ బేకరీ, శ్రీ మారుతి బెంగళూరు అయ్యంగార్ బేకరీ, కేక్ హౌస్, ఎస్‌కె బేకర్స్, బెంగళూరు అయ్యంగార్ బేకరీలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

తనిఖీలలో కేక్ హౌస్, శ్రీ మారుతి బెంగళూరు అయ్యంగార్ బేకరీ మరియు శ్రీధర్ బేకరీలలో గడువు తీరిన మరియు నాసిరకం ఆహార పదార్థాలు గుర్తించినట్లు వెల్లడించారు. అదేవిధంగా గడువు తీరిన 47 డార్క్ ఫాంటసీ బిస్కెట్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ యాక్ట్ (FSSAI Act2006) నిబంధనల మేరకు సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. తనిఖీలలో స్వాధీనం చేసుకున్న సుమారు 15 కిలోల గడువు ముగిసిన , కలుషితమైన ఆహార పదార్థాలను అధికారుల సమక్షంలో ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ఎన్. శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాలలో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన ఆహార పదార్థాలనే విక్రయించాలని సూచించారు. ప్రజలకు కూడా ప్యాకెట్ ఆహార పదార్థాలు కొనుగోలు చేసే ముందు తయారీ తేదీ, గడువు తేదీ తప్పనిసరిగా పరిశీలించాలని, దుర్వాసన, రుచి మార్పు లేదా అనుమానాస్పదంగా అనిపించే ఆహార పదార్థాలను వినియోగించవద్దని సూచించారు. ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి
# మోదీ ప్రభుత్వం దోచుకుంటోంది

- ఈ వాయిదాల పద్ధతిలో జరుగుతున్న దోపిడీలో ఎవరెవరు వాటా పొందుతున్నారు? మీరెందుకు ఇంతగా రాజీపడ్డారు?
- ప్రధాని మోదీని నిలదీసిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ :** దేశంలో ఇంధన ధరలు దఫాదఫాలుగా పెంచుతుండంపై కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పది రోజుల్లోనే మూడుసార్లు ధరలు పెంచిందని మండిపడింది. ప్రభుత్వం ప్రజల సంపాదనను విడతల వారీగా దోచుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం ఉందని ఖర్గే ఎక్స్ వేదికగా శనివారం పోస్టు చేశారు. ఇతర దేశాలు తమ ప్రజలకు ఉపశమనం కలిగిస్తుండగా, ఇక్కడి బిజెపి ప్రభుత్వం వారిని దోచుకోవడం కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. ఈసారి పెట్రోల్ ధరలు రూ.100 దాటాయని, ప్రజల సంపాదనను విడతల వారీగా దోచుకుంటున్నారన్నారు. 'పెట్రోల్, డీజిల్‌పై రోజుకు రూ.1,000 కోట్ల కేంద్ర పన్ను విధించినా బిజెపి ఆకలి తీరలేదు... అంతర్జాతీయ ధరలు తక్కువగా ఉన్నప్పుడు, వారు ఆ ప్రయోజనాలను ప్రజలకు పంచలేదు బదులుగా, వారిని నిర్దాక్షిణ్యంగా దోచుకున్నారు' అని ఖర్గే తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సంక్షోభం వచ్చినప్పుడు ఎన్నికల ప్రచారంలో బిజెపి మునిగిపోయిందని, ఆ తర్వాత ఇప్పుడు త్యాగం గొప్పతనం గురించి చెబుతోందని ఆయన విమర్శించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఇంధన ధరలు అత్యంత తక్కువగా ఉన్నాయని కమలం పార్టీ నేతలు చెబుతున్నారని ఖర్గే ఆగ్రహించారు. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత అంతా బాగానే ఉందని భారతీయులకు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని అన్నారు. కానీ అదే సమయంలో ఇతర దేశాలు తమ పౌరులకు చురుకుగా సహాయాన్ని అందించాయని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఆ తర్వాత, కేవలం 8 రోజుల్లోనే పెట్రోల్ డీజిల్ ధరలను మూడుసార్లు పెంచారు అని ఆయన మండిపడ్డారు. 'నరేంద్ర మోదీ జీ, మాకు చెప్పండి... ఈ వాయిదాల పద్ధతిలో జరుగుతున్న దోపిడీలో ఎవరెవరు వాటా పొందుతున్నారు? మీరెందుకు ఇంతగా రాజీపడ్డారు' అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో అసలైన సంక్షోభం నాయకత్వానిదే... ఆ విషయాన్ని ఇప్పుడు 14 కోట్ల మంది భారతీయులు గ్రహించారు అని ఖర్గే ఆరోపించారు. విదేశాలతో పోలిస్తే భారతదేశంలో ధరలు అత్యంత తక్కువగా ఉన్నాయని తమకు చెప్పారన్నారు. పశ్చిమ ఆసియాలో యుద్ధం చెలరేగినప్పుడు, ప్రధాని మోదీ మన భారతీయులకు అంతా బాగానే ఉంది అంటూ మత్తుమందు ఇచ్చారని విమర్శించారు. ఇటలీ ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి, తమ ప్రజలకు కొంత ఉపశమనం కలిగించిందని కాంగ్రెస్ అధినేత ఉదాహరణగా పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడంతో, పౌరులకు పెట్రోల్ ధరలు లీటరుకు సుమారు రూ. 17 మేర తగ్గాయి. జర్మనీ చమురుపై పన్నులు తగ్గించడంతో, ఇంధన ధరలు లీటరుకు రూ. 1719 మేర తగ్గాయని, యుకె గృహాలకు 100 పౌండ్ల చమురు సహాయం అందించడంతో పాటు ఇంధనం, విద్యుత్‌పై పన్నులు తగ్గించిందని కూడా ఆయన అన్నారు. ఐర్లాండ ప్రకటించిన 25 కోట్ల యూరోల సహాయ ప్యాకేజీతో పెట్రోల్ ధరలు లీటరుకు సుమారు 0.15 యూరోలు, డీజిల్ ధరలు 0.20 యూరోలు తగ్గాయని ఆయన తెలిపారు.

## ఇంధన సరఫరాలో
# అంతరాయం లేదు

- కొన్ని ప్రాంతాల్లో అధిక డిమాండ్ కారణంగానే అంతరాయం ఇది తాత్కాలికమే : ఐఒసి ప్రకటన




**న్యూఢిల్లీ :** దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని దేశంలోనే అతిపెద్ద చమురు సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) శనివారం తెలిపింది. కొన్ని రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధన కొరత ఏర్పడటాన్ని 'అత్యంత స్థానికమైనది'గా, తాత్కాలికమైనదిగా అభివర్ణించింది. ప్రాంతీయ డిమాండ్ – సరఫరా వ్యత్యాసాలు, మారుతున్న అమ్మకాల సరళి కారణంగానే ఈ కొరత ఏర్పడిందని స్పష్టం చేసింది. పంట కోత కాలంలో డీజిల్ వినియోగం పెరగడం, రిటైల్ ధరలు సాపేక్షంగా ఎక్కువగా ఉన్న ప్రైవేట్ పంపుల నుండి వినియోగదారులు తరలిరావడం, పెరిగిన అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బల్క్ ఇంధన సరఫరాలకు ధరలు నిర్ణయించడంతో ప్రభుత్వ రంగ అవుట్‌లెట్లలో సంస్థాగత కొనుగోళ్లు పెరగడం వంటి కారణాల వల్ల కొన్ని అవుట్‌లెట్లలో డిమాండ్ పెరిగిందని ఈ ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్ తెలిపింది. ఈ నెల 1–22 మధ్య పెట్రోల్ అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 14 శాతం పెరిగాయని, డీజిల్ అమ్మకాలు సుమారు 18 శాతం పెరిగాయని కంపెనీ తెలిపింది. ఇది దేశవ్యాప్తంగా తాము తీరుస్తున్న నిరంతరష అసాధారణంగా అధిక డిమాండ్ వృద్ధిని ప్రతిబింబిస్తుందని పేర్కొంది. తమ 42,000కు పైగా ఇంధన కేంద్రాల నెట్‌వర్క్‌లో చాలా తక్కువ సంఖ్యలో అవుట్‌లెట్లలో మాత్రమే సరఫరా అంతరాయాలు ఏర్పడ్డాయని, అయితే చాలా పంపుల వద్ద నిల్వలు, సరఫరాలు సాధారణంగా సరిపడా ఉన్నాయని తెలిపింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కొనసాగిస్తున్నాయని, అక్కడక్కడా తలెత్తే అంతరాయాలను పరిష్కరించి, సరఫరాలు నిరంతరాయంగా ఉండేలా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నాయని ఐఒసి తెలిపింది. డిమాండ్‌లో ఈ నిరంతర, అసాధారణమైన అధిక వృద్ధి ఉన్నప్పటికీ, ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా వినియోగదారుల అవసరాలను స్థిరంగా తీరుస్తూనే ఉందని పేర్కొంది.

## భారీగా డ్రగ్స్ పట్టివేత



**న్యూఢిల్లీ:** ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు భారీగా హైడ్రోపోనిక్ గంజాయిని పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరు థాయ్ జాతీయుల నుంచి రూ.48 కోట్ల విలువైన 47.805 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణికులు శుక్రవారం విమానం దిగి గ్రీన్ ఛానల్ దాటాక పట్టుబడ్డారని, ఇటీవల కాలంలో ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవండం ఇదే మొదటిసారి అని అధికారులు పేర్కొన్నారు. ఒక ప్రయాణికుడి దగ్గర 29 కిలోలు ఉన్న నాలుగు ప్యాకెట్లు, మరో ప్రయాణికుడి దగ్గర 19 కిలోలు ఉన్న రెండు ప్యాకెట్లు లభించాయన్నారు. మాదకద్రవ్యాలు, బంగారం అక్రమ రవాణాపై నిరంతరం కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందని విమానాశ్రయం అధికారులు తెలిపారు.

## ట్విషా శర్మ భర్త సమర్ధ్ శర్మకు
# వారం రోజుల పోలీస్ రిమాండ్



**భోపాల్ :** ట్విషా శర్మ మృతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆమె భర్త సమర్ధ్ శర్మకు భోపాల్ కోర్టు శనివారం ఏడు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. సమర్ధ్ శుక్రవారం కోర్టులో లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 12న ట్విషా శర్మ అనుమానాస్పదంగా మరణించింది. ఈ ఘటన తర్వాత నుంచి.. అంటే 10 రోజులపాటు భర్త సమర్ధ్ శర్మ పరారీలో ఉన్నాడు. తన లాయర్లతో కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. కోర్టులో మొదట ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ క్రమంలో చివరకు తన బెయిల్ పిటిషన్‌ను సమర్ధ్ శర్మ వాపస్ తీసుకున్నాడు. శుక్రవారం సాయంత్రం నాటకీయ పరిణామాల మధ్య లొంగిపోయాడు. పోలీసులు అతడిని అరెస్టు చేసి, భోపాల్ కోర్టులో హాజరుపర్చగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అనుదితా గుప్తా.. సమర్ధ్ శర్మకు వారం రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఇదే సందర్భంలో కోర్టులో తన పాస్‌పోర్ట్‌ను సమర్పించినట్లు ట్విషా శర్మ లాయర్ అంకుర్ పాండే తెలిపారు. నోయిడాకు చెందిన ట్విషా శర్మకు, లాయర్ అయిన భోపాల్‌కు చెందిన సమర్ధ్ శర్మకు గతేడాది వివాహం జరిగింది. అనంతరం ట్విషా శర్మను అదనపు కట్నం కోసం వేధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 12న ట్విషా శర్మ తన ఇంటిపై ఉరి వేసుకుని మరణించింది. దీనిపై ట్విషా కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె మరణం అనంతరం భర్త సమర్ధ్ శర్మ పారిపోయాడు. సమర్ధ్ శర్మ లాయర్ కాగా, అతడి తల్లి రిటైర్డ్ జడ్జి. ట్విషా శర్మ మృతదేహానికి ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు రెండోసారి పోస్టుమార్టం నిర్వహించనున్నారు. నలుగురు సభ్యుల వైద్య బృందం బయాప్సీ నిర్వహించనుంది. ఇటు బయాప్సీ రిపోర్ట్, అటు పోలీస్ కస్టడీలో సమర్ధ్ వెల్లడించే వివరాలను బట్టి.. కేసు విచారణ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

# దేశ అభివృద్ధి ప్రయాణంలో యువతదే కీలక భాగస్వామ్యం

- 19వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ
- 51 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**న్యూఢిల్లీ:** దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం 51 వేల మందికి పైగా యువతకు ఉద్యోగ నియామక పత్రాలను వర్చువల్‌గా పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న యువతకు ప్రధాని అభినందనలు తెలిపారు. రైల్వేలు, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్య తదితర కీలక రంగాల్లో వారు కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నారని చెప్పారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కీలక భాగస్వాములుగా మారబోతున్నారని పేర్కొన్నారు. 'ఈ రోజు దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు ఎంతో ముఖ్యమైన రోజు. 51 వేల మందికి పైగా యువకులు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. రాబోయే రోజుల్లో వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మీ పాత్ర ఎంతో కీలకం. ఈ విజయానికి మీ కుటుంబ సభ్యులను కూడా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను' అని ప్రధాని మోదీ అన్నారు. దేశ యువత సామర్థ్యంపై ప్రపంచ దేశాలకు విశేష నమ్మకం ఏర్పడిందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇటీవల తాను ఐదు దేశాల పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశాల్లో రాజకీయ నాయకులు, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో భారత్‌పై ఉన్న విశ్వాసం స్పష్టంగా కనిపించిందన్నారు. 'ప్రపంచం మొత్తం భారత యువతను చూసి ఎంతో ఆశాభావంతో ఉంది. భారతదేశ సాంకేతిక ప్రగతి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాయి. భారత యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు రావాలన్నదే మా లక్ష్యం' అని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత్‌లో పెరుగుతున్న సాంకేతిక భాగస్వామ్యాలను ప్రధాని వివరించారు. నెదర్లాండ్స్‌కు చెందిన ప్రముఖ సెమీకండక్టర్ సంస్థ ఎఎస్ఎంఎల్‌తో భారత టాటా గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని ప్రస్తావించారు. స్వీడన్‌తో టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో భాగస్వామ్యాలు కుదిరాయని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో సూపర్ కంప్యూటింగ్ రంగంలో సహకారం పెరుగుతోందని తెలిపారు. ఈ ఒప్పందాలన్నీ యువతకు కొత్త అవకాశాలను తీసుకురాబోతున్నాయని ప్రధాని అన్నారు. అదేవిధంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, క్రిటికల్ మినరల్స్, సస్టైనబుల్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో భారత్ వేగంగా ముందుకు సాగుతోందని చెప్పారు. స్వీడన్, నార్వే, ఇటలీ వంటి దేశాలతో గ్రీన్ ట్రాన్సిషన్, సస్టైనబుల్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. యుఎఇ, నార్వేతో కుదురుతున్న ఒప్పందాలు భారత్ షిప్‌బిల్డింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఉపాధి కల్పన లక్ష్యానికి ప్రతీకగా నిలుస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కూలిన చీతా హెలికాప్టర్..

ముగ్గురు ఆర్మీ ఆఫీసర్లకు తప్పిన ప్రమాదం..
సెల్ఫీ దిగిన మేజర్ జనరల్



**న్యూఢిల్లీ :** భారతీయ సైన్యాధికారులు ముగ్గురు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఆ ముగ్గురూ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ .. లడాఖ్‌లోని లేహ్ ప్రాంతంలో కూలింది. తంగ్సే ప్రాంతంలో కూలిన ఆ హెలికాప్టర్ ఘటన గురించి నిజాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. చీతా ఫ్లీట్‌కు చెందిన ఆ చాపర్ 20న కూలినట్లు తెలుస్తోంది. కానీ అధికారులు శనివారం ఆ విషయాన్ని ధృవీకరించారు. కూలిన చాపర్‌లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్, మేజర్ జనరల్ ఉన్నారు. సింగిల్ ఇంజిన్ చాపర్‌కు లెఫ్టినెంట్ కల్నల్‌తో పాటు ఓ మేజర్ పైలెట్‌గా ఉన్నారు. 3వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌కు చెందిన మేజర్ జనరల్ సచిన్ మెహతా కూడా ఆ చాపర్‌లో ఉన్నారు. ముగ్గురికీ గాయాలు అయినట్లు అధికారులు వెల్లడించారు. అయితే మేజర్ జనరల్ మెహతా.. కూలిన చాపర్ వద్ద ఓ సెల్ఫీ దిగారు. ఆ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కొండమీద రాళ్ల మధ్య .. కూలిన చాపర్ వద్ద కూర్చున్న ఫోటో షేర్ అవుతోంది. ప్రాణాలతో బయటపడడం ఓ మెరాకిల్‌గా భావిస్తున్నారు. పర్వత శ్రేణుల్లో భిన్నమైన వాతావరణం ఉంటుంది, అలాంటి వెదర్‌లో వయసు మళ్లిన చీతా చాపర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన పట్ల అధికారిక దర్యాప్తునకు ఆదేశించారు. 1970 దశకంలో తొలిసారి చీతా హెలికాప్టర్లను వినియోగించారు. 1984లో చేపట్టిన ఆపరేషన్ మేఘదూత్ కోసం ఈ హెలికాప్టర్లను వాడారు. సియాచిన్ గ్లేసియర్ వద్ద పాకిస్థానీ సైనికులను ఈ చాపర్లతో ఎదుర్కొన్నారు. అయితే గతంలోనూ పలు సందర్భాల్లో చీతా చాపర్లు నేలకూలాయి. అనేక మంది పైలెట్లు ప్రాణాలు కోల్పోయారు. చీతా హెలికాప్టర్‌లో అయిదుగురు ప్రయాణించవచ్చు. హై ఆల్టిట్యూడ ఫ్లయింగ్ చాపర్స్‌లో దీనికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత ఉన్నది.

## అదృశ్య శక్తులు రహస్యంగా
# దేశంపై ప్రమాదకర దాడి

- బిజెపిపై ఎస్‌పి చీఫ్ అఖిలేశ్ యాదవ్ పరోక్ష విమర్శలు



**లక్నో :** దేశంలోని కొన్ని అదృశ్య శక్తులు సమాజంపై, దేశ సామరస్యంపై రహస్యంగా అత్యంత ప్రమాదకరమైన దాడి చేస్తున్నాయని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ బిజెపిని పరోక్షంగా విమర్శలు చేశారు. బిజెపి నాయకులు, వారి అనుచరులకు సంబంధించిన ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాలు, సంస్థల వంటి ఆస్తుల చట్టబద్ధతను తనిఖీ చేయాలని న్యాయవాదులు చెబుతున్నట్లు ఆయన శనివారం ఎక్స్‌లో పేర్కొన్నారు. బిజెపి, వారి అనుచరులు నిర్మాణాలు, కార్యక్రమాలు, విపత్తుల పేరిట అన్ని చోట్ల నుంచి సేకరించిన వివిధ రకాల విరాళాలు, నిధులపై లెక్కలు అడగాలని, ఆడిట్ నిర్వహించాలని ఆయన అన్నారు.అవును, దీని చట్టపరమైన అంశాన్ని వివరించాలని ప్రజలు కూడా అడుగుతున్నారు: ఈ నమోదుకాని వ్యక్తులు ఎవరి పేరు మీద భూములు తీసుకుని నిర్మాణాలు చేపడుతున్నారు, ఈ ఆస్తులు బినామీలు కాకుండా ఎలా ఉంటాయి?, రహస్య కార్యకలాపాలలో నిమగ్నమైన బిజెపి అనుచరుల ఇటువంటి నిర్మాణాలను కార్యాలయాలు అనాలా లేక అడ్డాలు అనాలా? అని అఖిలేశ్ ప్రశ్నించారు. నిజమైన ఆయుధాలకు లైసెన్సులు అవసరం, కానీ దేశానికి, సామాజిక సామరస్యానికి తీవ్రమైన అంతర్గత నష్టం కలిగిస్తున్న కొన్ని కనిపించని ఆయుధాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) పేరును నేరుగా ప్రస్తావించకుండా, ఈ 'సంగీసాథీ' చట్టవిరుద్ధ సహచరుల ఖర్చులను ఎవరు భరిస్తున్నారని ఎస్‌పి అధినేత ప్రశ్నించారు. 'ఈ స్వదేశీ సంగీసాథీ అని పిలవబడే వారు విదేశీ పర్యటనలకు ఎందుకు వెళ్తున్నారు? వలసవాద కాలం నుండి ఈ సంగీసాథీ ఎవరి కీలుబొమ్మలుగా ఉన్నారు? ఈ సంగీసాథీల చరిత్ర గూఢచర్యంతో ఎందుకు ముడిపడి ఉంది? సామాజిక సామరస్యాన్ని ఎందుకు దెబ్బతీస్తున్నారు? ఇప్పుడు, ఏ కొత్త కుట్ర కింద ఈ 'సంగీసాథీ'లు 'మానసిక గౌరవం'పై లాఠీలతో దాడి చేయించుకుంటున్నారు? అని న్యాయవాదులు కూడా అడుగుతున్నారు' అని అఖిలేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బిహార్‌లో బిజెపి ఎన్‌కౌంటర్లు, బుల్డోజర్ పాలన తీసుకొచ్చింది

- న్యాయంతో కూడిన అభివృద్ధి నినాదాన్ని వదిలేసింది
- సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య




**పాట్నా :** బిహార్‌లో అధికార బిజెపిపై వామపక్షం తీవ్రంగా విమర్శించింది. రాష్ట్రంలో న్యాయంతో కూడిన అభివృద్ధి నినాదాన్ని వదిలేసి 'ఎన్‌కౌంటర్లు, బుల్డోజర్ల పాలన'ను తీసుకువచ్చిందని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య ఆరోపించారు. బిహార్ ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టిన సుమారు నెల రోజుల తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టాచార్య మాట్లాడుతూ, బిజెపి ప్రాధాన్యతలు చట్టబద్ధమైన పాలనకు హానికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. 'నితీష్ కుమార్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించడమే కాదు, రాజకీయ చర్చ, పాలన నమూనా కూడా తలకిందులయ్యాయన్నారు. 'సుశాసన్' (సుపరిపాలన), 'న్యాయ్ కే సాథ్ వికాస్' (న్యాయంతో కూడిన అభివృద్ధి) అనేవి ప్రభుత్వ నినాదాలుగా లేవు అని భట్టాచార్య ఆరోపించారు. బిజెపి పాలనలో ఎన్‌కౌంటర్లు, బుల్డోజర్లు అనేవి సర్వసాధారణ పదాలుగా మారాయన్నారు. ఎన్‌కౌంటర్లు, బుల్డోజర్ల పాలన అంటే చట్టబద్ధమైన పాలన కుప్పకూలిందని అర్థం అని వామపక్ష నాయకుడు ఆరోపించారు. ఆక్రమణలకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలు, మత ఉద్రిక్తతలు, మూకదాడులు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత నేతృత్వంలోని ఉద్యమాలపై క్రూరమైన అణచివేత పేరిట రాష్ట్రం ఇప్పుడు పెద్ద ఎత్తున ప్రజల నిర్వాసితులయ్యే ప్రమాదాన్ని ఎదుర్కొంటోందని ఆయన పేర్కొన్నారు. 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రస్తావిస్తూ, 'ఇది చాలావరకు ఇంటర్నెట్ దృగ్విషయం కావచ్చు, అయినప్పటికీ, ఇది దేశంలోని బాధిత యువత గొంతుకను ప్రతిధ్వనిస్తుంది. అందుకే మేము దీనికి మద్దతు ఇస్తున్నాము. దాని సోషల్ మీడియా ప్రొఫైల్‌లపై ఆంక్షలు విధించడం, తన ప్రత్యర్థులను బెదిరించడానికి ఇష్టపడే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇప్పుడు తానే భయపడుతోందనడానికి నిదర్శనం' అని సిపిఐ(ఎంఎల్)(ఎల్) నాయకుడు అన్నారు. పొరుగున ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నిష్పక్షపాతాన్ని కూడా భట్టాచార్య ప్రశ్నించారు. బిహార్‌లో జరిగిన ప్రక్రియ కంటే మరింత దారుణమైన ఎస్ఐఆర్ తర్వాత జరిగిన ఎన్నికలలో అక్కడ బిజెపి, తృణమూల్ కాంగ్రెస్‌ను అధిగమించింది. ట్రిబ్యునల్ వారి వాదనలను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల లక్షలాది మంది ప్రజలకు ఓటు వేసే అవకాశం దక్కలేదు. అంతేకాకుండా, ఎన్నికల సంఘం రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగిందని గొప్పలు చెప్పుకున్నప్పటికీ, పోలింగ్‌ను నిశితంగా పరిశీలిస్తే చాలా చోట్ల ప్రతి వ్యక్తి ఓటు వేయడానికి 40 సెకన్ల కంటే తక్కువ సమయం పట్టిందని తెలుస్తోంది. ఇది ఎన్నికలు నిర్వహించిన తీరుపై తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తోంది' అని భట్టాచార్య ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో బక్రీద్ పండుగకు ముందు గోవధ చుట్టూ నెలకొన్న వివాదాన్ని కూడా ఆయన ప్రస్తావిస్తూ, 'విచ్ఛిన్నకర ఎజెండాను అనుసరిస్తూ ఎన్నో ఏళ్లుగా నెలకొని ఉన్న మత సామరస్యాన్ని బిజెపి దెబ్బతీస్తోందని' ఆరోపించారు.

## 'విబి – జి రామ్ జి'
# ముసాయిదా నిబంధనలు ప్రచురణ



**న్యూఢిల్లీ :** ఎంజి నరేగాను రద్దు చేస్తూ ఆ స్థానంలో కొత్తగా 'విబి – జి రామ్ జి'ని తీసుకురావడంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. మొండి వైఖరిని ప్రదర్శిస్తూ, ముందుకు వెళ్తోంది. జులై 1 నుండి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ చట్టం అమలులోకి వస్తుందని నోటిఫై చేసిన నేపథ్యంలో కేంద్రం శనివారం నాడు 'వికసిత్ భారత్ – రోజ్‌గార్ , అజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం, 2025 (విబి – జి రామ్ జి) కింద ముసాయిదా నిబంధనలను ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రచురించింది. చట్టంలోని సెక్షన్ 33, ఇతర సంబంధిత నిబంధనల కింద రూపొందించబడిన ఈ ముసాయిదా నిబంధనలను, వాటిని ఖరారు చేయడానికి ముందు వాటాదారుల సంప్రదింపులను సులభతరం చేయడానికి ప్రజల కోసం అందుబాటులో ఉంచారు. ప్రతిపాదిత నిబంధనలలో పరివర్తన నిబంధనలు, జాతీయ స్థాయి స్టీరింగ్ కమిటీ, కేంద్ర గ్రామీణ రోజ్‌గార్ గ్యారెంటీ కౌన్సిల్, పరిపాలనా ఖర్చులు, ఫిర్యాదుల పరిష్కారం, వేతనాలు, నిరుద్యోగ భృతి చెల్లింపు,, శాసనసభలు లేని కేంద్రపాలిత ప్రాంతాల ఖర్చులతో సహా, నిర్దేశిత కేటాయింపులకు మించి అయిన ఖర్చులు వంటి అంశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని అమలు చేయడానికి అవసరమైన సంస్థాగత, పరిపాలనా, ఆర్థిక, పాలనా చట్రాన్ని ఏర్పాటు చేయడమే ఈ నిబంధనల లక్ష్యమని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. భాగస్వామ్య పాలనను నిర్ధారించడం, రాష్ట్రాలు, సంస్థలు, నిపుణులు, పౌర సమాజ సంస్థలు, ప్రజల నుండి నిర్మాణాత్మక అభిప్రాయాన్ని స్వీకరించడం ఈ సంప్రదింపుల ప్రక్రియ లక్ష్యమని వారు తెలిపారు. ప్రస్తుత కార్యక్రమం స్థానంలో రాబోయే కొత్త గ్రామీణ ఉపాధి హామీ పథకం అయిన విబిజి రామ్ జికి, ఎంజిఎన్ఆర్ఇజిఎ నుండి మారడానికి అవసరమైన చట్రాన్ని ముసాయిదా పరివర్తన నిబంధనల నియమాలు వివరిస్తాయి. రాష్ట్రాలు కొత్త పథకాన్ని నోటిఫై చేసే వరకు, ఈ పరివర్తన కాలంలో పనులు కొనసాగడం, బాధ్యతల పరిష్కారం, రికార్డుల బదిలీ, ఇకెవైసి ధృవీకరించిన జాబ్ కార్డుల చెల్లుబాటు, కార్మికుల హక్కులు కొనసాగడం వంటివాటిని ఈ నిబంధనలు నిర్ధారిస్తాయి.

# బాలిక హత్య దారుణం

ఇలాంటి అమానవీయ చర్యను సమాజం ఎప్పటికీ అంగీకరించబోదు : సిఎం విజయ్



**కోయంబత్తూరు/చెన్నై :** తమిళనాడు కోయంబత్తూరులోని సూలూరులో 10 ఏళ్ల బాలిక దారుణ హత్యకు గురవడం రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని రేకెత్తించింది. ప్రతిపక్షాల ఆందోళనల నేపథ్యంలో శనివారం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ ఘటనను భయంకరమైనదిగా తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ అభివర్ణించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, హత్యపై సమగ్రంగా, వేగంగా దర్యాప్తు జరపాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్, ఎఐఎడిఎంకె అధినేత ఎడప్పాడి కె. పళనిస్వామితో పాటు పలువురు ఈ విషయంలో న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో విజయ్ పోస్టు చేస్తూ 'ఈ ఘటనపై సమగ్రంగా, వేగంగా దర్యాప్తు జరిపి, వెంటనే ఛార్జిషీట్ దాఖలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించాను అని పేర్కొన్నారు. బాధితురాలి కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శుక్రవారం కోయంబత్తూరులో 10 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటన తీవ్రమైన బాధను, దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ఇలాంటి అమానుషమైన, క్షమించరాని నేరపూరిత చర్యలను మన సమాజంలో ఎన్నటికీ సహించలేమని సిఎం అన్నారు. మహిళలు, పిల్లలపై ఇలాంటి ఘోరాలకు పాల్పడే వారికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం 'అన్ని తక్షణ, అవసరమైన చర్యలు తీసుకుంటాం' అని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, డిఎంకె నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌తో సహా పలువురు రాజకీయ నాయకులు ఈ ఘటనను ఖండించారు. 'ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ హత్యకు నిజమైన న్యాయం జరగాలని అన్ని వర్గాల నుంచి గళం వినిపిస్తోంది' అని ఉదయనిధి తన సోషల్ మీడియా పేజీలో రాశారు. బాధితురాలి కుటుంబానికి డిఎంకె అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, 'కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 12 రోజుల్లోనే లైంగిక హింస, గంజాయి స్మగ్లింగ్‌తో సహా 30కి పైగా ప్రధాన ఘటనలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఆ చిన్నారి అపహరణ, హత్య సంఘటనను తాము సుమోటోగా పరిగణనలోకి తీసుకున్నామని జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) తెలిపింది. ఈ సంఘటనపై ఏడు రోజుల లోగా వివరణాత్మక చర్యల నివేదిక సమర్పించాలని తమిళనాడు డిజిపిని కమిషన్ కోరింది. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, దర్యాప్తును అత్యంత సున్నితత్వంతో, అత్యవసర ప్రాతిపదికన నిర్వహించాలని తమిళనాడు అధికారులను ఆదేశించినట్లు జాతీయ కమిషన్ పేర్కొంది.

